PRGI NO: APMUL/26/A3106

ప్రజాగళమే స్పంద TV
సత్యానికి స్వరం
24x7 NEWS CHANNEL

ప్రజాగళమే
# స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
PRAJA GALAME SPANDA | प्रजागलमे स्पंद

సోమవారం 10-8-2026 | సంపుటి: 1 సంచిక : 14 పేజీలు:8 వెల: రూ.5 | CIRCULATED FROM : GUNTUR, VIJAYAWADA, VISAKHAPATNAM, PRAKASHAM, NELLORE, TIRUPATHI, HYDERABAD, RANGAREDDY, MEDAK, KARIMNAGAR WARANGAL



ఎయిరిండియా విమానం టర్బులెన్స్ ఘటన
## పైలట్‌కు డోప్ టెస్టులో పాజిటివ్!



## గిరిజన హక్కులకు
# చంద్రబాబు భరోసా

గిరిజనుల హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగనివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు దక్కాల్సిన ఉద్యోగాలు, భూమి హక్కులు, అభివృద్ధి అవకాశాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జీవో-3, 1/70 చట్టానికి చట్టపరమైన రక్షణ కల్పించే అంశంపై కేంద్రం, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

### జీవో-3పై న్యాయపోరాటానికి సిద్ధం

ఏజెన్సీలో గిరిజనులకే 100 శాతం ఉద్యోగాలు

అభివృద్ధి, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ గుర్తింపు

ఆదివాసీ యువతకు ఏఐ, పోటీ పరీక్షల శిక్షణ

అమరావతి: గిరిజన ప్రాంతాల అభివృద్ధిని కేవలం సంక్షేమ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని గిరిజన జనాభా అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలోని వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు, పర్యాటకం, విద్య, వైద్య రంగాలను సమన్వయం చేసి గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గిరిజన రైతులు పండించే పంటలకు మార్కెట్ కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని సీఎం చెప్పారు. అరకు కాఫీకి ఇప్పటికే దేశ, విదేశాల్లో మంచి గుర్తింపు వచ్చిందని.. అదే తరహాలో పైనాపిల్, పసుపు, తేనె, తాటిబెల్లం, రబ్బరు వంటి ఉత్పత్తులకు కూడా అంతర్జాతీయ మార్కెట్ కల్పిస్తామని వెల్లడించారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటక రంగానికి ఉన్న అవకాశాలను గిరిజన యువత, మహిళలు వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. అరకు, లంబసింగి, పాడేరు ప్రాంతాల్లో ప్రకృతి పర్యాటకానికి భారీ అవకాశాలున్నాయని చెప్పారు. గిరిజనులు తమ ఇళ్లను పర్యాటకులకు వసతి కల్పించే కేంద్రాలుగా మార్చుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి ఏజెన్సీ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యా రంగంలో గిరిజన విద్యార్థులకు ఆధునిక అవకాశాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. కృత్రిమ మేధ, ఆంగ్లభాష, జీవన నైపుణ్యాలు, వృత్తి విద్య, ఉద్యోగ సాధన వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో గిరిజన విద్యార్థులకు కృత్రిమ మేధపై శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. జేఈఈ, నీట్ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు విశాఖలో ప్రత్యేక విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను

(మిగతా 2వ పేజీలో)




### 7 రోజుల పోరాటం తర్వాత కన్నుమూత

మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన యువకులు

ప్రమాద కేసు హత్యా నేరంగా మార్పు

రూ.20 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం

పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందన్న ప్రియాంక తండ్రి వెంకటేశ్

మద్యం మత్తులో నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థిని ప్రియాంక (28) కన్నుమూశారు. రాజమహేంద్రవరంలో ఈ నెల 3న జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం 3.32 గంటలకు మృతి చెందారు. వైద్యులు ఆమె మృతిని ధ్రువీకరించడంతో పోలీసులు కేసును హత్యా నేరంగా మార్చారు.

రాజమహేంద్రవరం: ప్రియాంక తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరంలోని ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి సహచర విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. థియేటర్ గేటు వద్ద వాహనాలు ఆగిన సమయంలో నామవరానికి చెందిన సురవరపు దశ్వంత్, లాలాచెరువుకు చెందిన ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ మద్యం మత్తులో వేగంగా కారును నడుపుతూ వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టారు. అక్కడితో ఆగకుండా మరోసారి కారుతో ఢీకొట్టడంతో ప్రియాంక కిందపడిపోయారు. అనంతరం కారు ఆమెపై నుంచి వెళ్లడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో ఈ నెల 6న ఆమెను సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఏడు రోజులపాటు వైద్యులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆమెను కాపాడలేకపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో పోలీసులు తొలుత సాధారణ రోడ్డు ప్రమాదం, తీవ్ర గాయాలకు సంబంధించిన

(మిగతా 2వ పేజీలో)

### కళ్లెదుటే.. కలల సౌధం కూలిపోయింది

ప్రియాంక మృతి తమ కుటుంబానికి తీరని లోటని ఆమె తండ్రి వెంకటేశ్ కన్నీరుమున్నీరయ్యారు. తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్‌పూర్ ఆమె స్వస్థలం. వెంకటేశ్, చంద్రకళ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. కుటుంబం తొలుత స్వగ్రామంలో నివసించగా, పిల్లల చదువుల కోసం కర్నూలులో స్థిరపడ్డారు. అనంతరం హైదరాబాద్‌కు మకాం మార్చారు. ప్రియాంక వైద్య విద్యను అభ్యసిస్తుండగా, ఆమె ఇద్దరు చెల్లెళ్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు.

\- ప్రియాంక తండ్రి వెంకటేశ్



## పట్నా హైకోర్టు సీజేగా తెలుగు తేజం జస్టిస్ కామేశ్వరరావు!

సుప్రీంకోర్టు కొలీజియం నుంచి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు

జస్టిస్ కామేశ్వరరావుది ఏపీలోని కోనసీమ జిల్లా

మరో మూడు హైకోర్టులకు కూడా కొత్త సీజేల పేర్ల ప్రతిపాదన

త్వరలో రాష్ట్రపతి ఆమోదం, కేంద్రం నుంచి ఉత్తర్వులు

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..
## ఏపీ యువ ఇంజనీర్ దుర్మరణం



ఉద్యోగంలో చేరిన ఐదు నెలలకే ఈ దుర్ఘటన

మృతుడు తిరుపతి జిల్లా చిట్వేల్ మండలానికి చెందిన దిలీప్‌కుమార్

మృతదేహం తరలింపునకు ఐదు రోజులు పట్టే అవకాశం

రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం..
## సరికొత్త కారిడార్‌పై భారీ ప్లాన్!

భారత్‌తో రైల్వే కనెక్టివిటీ ఏర్పాటుకు రష్యా ప్రయత్నాలు

హిందూ మహాసముద్రానికి ప్రత్యామ్నాయ భూమార్గంపై దృష్టి

తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాక్ మీదుగా మార్గం పరిశీలన

కీలక సముద్ర జలసంధులపై ఆధారపడటం తగ్గించుకోవడమే లక్ష్యం



## శ్రీశైలం అడవుల్లో ఎలివేటెడ్ కారిడార్.. 4 లేన్లకు విస్తరణ

నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు ఎన్‌హెచ్ఏఐకి అప్పగింత

భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

కొత్త ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయనున్న అధికారులు

పెరగనున్న ప్రాజెక్టు వ్యయం, నిధుల సమీకరణపై త్వరలో భేటీ



శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ గుండా నిర్మించతలపెట్టిన ప్రతిష్ఠాత్మక ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటివరకు 2 లేన్లుగా నిర్మించాలనుకున్న ఈ ప్రాజెక్టును 4 లేన్లకు విస్తరించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఇదే సమయంలో, ప్రాజెక్టు పనులను

(మిగతా 2వ పేజీలో)


## హర్మూజ్ జలసంధిపై వీడని ఉత్కంఠ.. అమెరికా, ఇరాన్‌ల పరస్పర విరుద్ధ ప్రకటనలు

ఇరాన్‌తో పాక్షికంగానే చర్చలు జరుపుతున్నామన్న ట్రంప్

సైనిక చర్యకు బదులు ఆర్థిక ఒత్తిడి పెంచడానికే మొగ్గుచూపుతున్నామని వెల్లడి

అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని మరోసారి స్పష్టం చేసిన ఇరాన్

హర్మూజ్‌లో తాత్కాలిక మార్గంపై ఒమన్‌తో ఒప్పందానికి దగ్గరగా ఉన్నామని ప్రకటన



ఇరాన్‌తో తాము 'పాక్షికంగానే చర్చలు' జరుపుతున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్యకు ఆదేశించే బదులు, ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచడానికే తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. యాక్సియోస్ వార్తా సంస్థతో ఫోన్‌లో మాట్లాడిన ట్రంప్, ఈ విషయాన్ని తాము పెద్దదిగా చేయడం లేదని అన్నారు. ఆర్థికంగా ఇరాన్ చాలా బలహీనమైన స్థితిలో ఉందని ఆయన

(మిగతా 2వ పేజీలో)

స్పందన
ప్రజాగళమే
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం, ఆగస్టు 10, 2026

# మెడికో ప్రియాంక మృతి



కేసు నమోదు చేశారు. అనంతరం ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని ఉద్దేశపూర్వక హత్యాయత్నంగా కేసును మార్చారు. ప్రియాంక మృతి చెందడంతో హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు, ఇతర ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రియాంక మృతదేహాన్ని సికింద్రాబాద్ నుంచి గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రాజమహేంద్రవరం పోలీసులు అక్కడికి చేరుకున్న అనంతరం పోస్టుమార్టం నిర్వహించనున్నారు. ప్రియాంక మృతితో కుటుంబసభ్యులు, స్నేహితులు, సహచర వైద్య విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రియాంక మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని మృతి తనను కలచివేసిందని పేర్కొన్నారు. 'డాక్టర్‌గా సేవలందిస్తూ కుటుంబానికి పేరు తీసుకొస్తానని నా కూతురు ఎప్పుడూ చెప్పేది. మా కళ్లెదుటే ఆమె కలల సౌధం కూలిపోయింది. బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలన్న ఆశతో శనివారం వరకు పోరాడాం. ఒక్కో అవయవం దెబ్బతింటోందని వైద్యులు చెప్పడంతో చివరకు ఆశలు వదులుకోవాల్సి వచ్చింది. ప్రియాంక చాలా బాధ్యతగా, ఉన్నత ఆశయాలతో ఉండేది. మా కుటుంబంలో తొలి డాక్టర్ కావాలని కలలు కనేది. "నేను మిమ్మల్ని చూసుకుంటా నాన్నా" అని ఎప్పుడూ ధైర్యం చెప్పేది' అని వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై దర్యాప్తు తీరును తెలుసుకునేందుకు రాజమహేంద్రవరం వచ్చినట్లు ఆయన తెలిపారు. పోలీసులు కేసులో నమోదు చేసిన సెక్షన్లు, సేకరించిన సీసీ ఫుటేజీ, ఇతర ఆధారాలను తమకు వివరించారని చెప్పారు. దీంతో పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఏర్పడిందన్నారు. 'నా కుమార్తెకు, నిందితులకు ఇంతకుముందు ఎలాంటి పరిచయం లేదు. మద్యం మత్తులో వారు కారుతో రెండుసార్లు ఢీకొట్టారు. అనంతరం వాహనాన్ని ఆమె తలపై నుంచి పోనిచ్చారు. ఇది కేవలం ప్రమాదం కాదు.. హత్యే. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. తప్పు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలి' అని వెంకటేశ్ కోరారు.

**నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తాం: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

వైద్య విద్యార్థిని ప్రియాంక మృతిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్యురాలిగా ఎంతోమందికి సేవలు అందించాల్సిన యువతి ఇలా అర్థాంతరంగా మృతి చెందడం బాధాకరమన్నారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ఘటనపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని హోం మంత్రి అనిత తెలిపారు. మంత్రి లోకేశ్‌తో కలిసి కేసు దర్యాప్తు పురోగతిని పరిశీలిస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రియాంక తండ్రి వెంకటేశ్‌తో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పామని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం.. సరికొత్త కారిడార్‌పై భారీ ప్లాన్!

**భారత్‌తో రైల్వే కనెక్టివిటీ ఏర్పాటుకు రష్యా ప్రయత్నాలు**

**హిందూ మహాసముద్రానికి ప్రత్యామ్నాయ భూమార్గంపై దృష్టి**

**తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాక్ మీదుగా మార్గం పరిశీలన**

**కీలక సముద్ర జలసంధులపై ఆధారపడటం తగ్గించుకోవడమే లక్ష్యం**

**ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని స్పష్టం చేసిన రష్యా**



భారత్‌తో నేరుగా రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేసి, తద్వారా హిందూ మహాసముద్రానికి భూమార్గం ద్వారా చేరుకునే అవకాశాలపై రష్యా అన్వేషిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుపై మాస్కో తీవ్రంగా దృష్టి సారించిందని, ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ ప్రణాళికను పరిశీలిస్తున్నామని రష్యా ఉప ప్రధాని మరాత్ ఖుస్నుల్లిన్ స్వయంగా వెల్లడించారు. రష్యా వార్తా సంస్థ 'టాస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను తెలిపారు. కీలకమైన సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని ఖుస్నుల్లిన్ ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యంగా, బోస్ఫరస్ జలసంధి, హర్మూజ్ జలసంధి వంటి అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన మార్గాలలో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా భూమార్గ రవాణా కారిడార్లను అభివృద్ధి చేయాలని రష్యా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు 25 శాతం, ఎల్ఎన్‌జీ రవాణాలో 20 శాతం హర్మూజ్ జలసంధి నుంచే జరుగుతుంది. ఈ మార్గాల్లో ఉండే ఉద్రిక్తతలు, ఇబ్బందులు తమ దేశ రవాణా వ్యవస్థపై ప్రభావం చూపకూడదనేది రష్యా వ్యూహంగా కనిపిస్తోంది.

# శ్రీశైలం అడవుల్లో ఎలివేటెడ్ కారిడార్.. 4 లేన్లకు విస్తరణ



వేగవంతం చేసేందుకు పర్యవేక్షణ బాధ్యతలను కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నుంచి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి–765లో ఆమనగల్ నుంచి మన్ననూరు చెక్‌పోస్ట్ వరకు ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలో ఉండగా, మధ్యలోని 54 కిలోమీటర్ల అటవీ భాగం మాత్రమే కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ పరిధిలో ఉండేది. దీనివల్ల సాంకేతిక విశ్లేషణలు, టెండర్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోందని భావించిన కేంద్రం, సమగ్ర పర్యవేక్షణ కోసం మొత్తం మార్గాన్ని ఎన్‌హెచ్‌ఏఐకి అప్పగించింది. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఏఐ తెలంగాణ విభాగం అధికారులు, వైల్డ్‌లైఫ్ బోర్డు ప్రతినిధులతో కలిసి అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. గతంలో 2 లేన్ల కారిడార్ నిర్మాణానికి రూ. 7,668 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే, ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి ట్రాఫిక్ గణనీయంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఒకేసారి 4 లేన్ల నిర్మాణం చేపట్టడమే సరైనదని భావిస్తున్నారు. ఒకే పిల్లర్‌పై ఇరువైపులా వాహనాలు వెళ్లేలా పేవ్డ్ షోల్డర్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ మార్పులకు అనుగుణంగా ఎన్‌హెచ్‌ఏఐ త్వరలోనే కొత్త డీపీఆర్ సిద్ధం చేయనుంది. ఈ నిర్మాణ ప్రక్రియ వల్ల అటవీ ప్రాంతంలో సుమారు 2 లక్షల చెట్లపై ప్రభావం పడుతుందని ప్రాథమిక అంచనా. గతంలో ఈ ప్రాజెక్టు ఆర్థికంగా అంత లాభదాయకం కాదని కేంద్రం భావించినా, శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రయాణ సమయం తగ్గించడంతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వాణిజ్యానికి ఇది అత్యంత కీలకమని తెలంగాణ ప్రభుత్వం నొక్కిచెప్పింది. ప్రాజెక్టు వ్యయంలో 50 శాతం భరించేందుకు కూడా అంగీకరించింది. తాజాగా 4 లేన్లకు విస్తరిస్తున్నందున ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉంది. పెరిగిన వ్యయం, నిధుల సమీకరణ వంటి అంశాలపై త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య సమావేశం జరగనుంది.

## అమరవీరుల కుటుంబాలకు అండగా తెలంగాణ పోలీస్.. 'టీజీ-వీర్' ఆవిష్కరణ

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం 'టీజీ–వీర్' పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబాలు తమకు అందాల్సిన ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, నివేశన స్థలాల కేటాయింపు సహా ఇతర ప్రయోజనాలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అమరవీరుడి సర్వీసు వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఒకేచోట లభ్యమవుతాయి. యూనిట్, రాష్ట్ర స్థాయిల్లోని ఉన్నతాధికారులు ఈ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు. జిల్లాల పర్యటనలో భాగంగా రెండో రోజు వరంగల్‌కు చేరుకున్న డీజీపీ సీవీ ఆనంద్.. మావోయిస్టుల పోరాటంలో అసువులు బాసిన 28 మంది పోలీసు కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా 'టీజీ–వీర్' పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం, పెన్షన్ వంటి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పలు కుటుంబాలు డీజీపీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్‌ను డీజీపీ ఆదేశించారు. నక్సల్స్ ఉద్యమం ఉద్ధృతంగా ఉన్న కాలంలో తాను వరంగల్‌లోనే వృత్తి జీవితాన్ని ప్రారంభించానని ఈ సందర్భంగా డీజీపీ గుర్తుచేసుకున్నారు. ఎందరో పోలీసుల ప్రాణత్యాగాల పునాదులపైనే ఈ ప్రాంతంలో నేడు శాంతి నెలకొందని ఆయన పేర్కొన్నారు.

## ఎయిరిండియా విమానం టర్బులెన్స్ ఘటన పైలట్‌కు డోప్ టెస్టులో పాజిటివ్!

ఇటీవలే థాయ్ లాండ్ లోని ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తుండగా గాల్లో భారీ కుదుపులకు (ఎయిర్ టర్బులెన్స్) లోనైన ఎయిరిండియా విమాన ఘటనలో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం తర్వాత విమాన కెప్టెన్‌కు నిర్వహించిన డోప్ టెస్టులో ఆయన పాజిటివ్‌గా తేలినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఏవియేషన్ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పరిణామంతో అధికారులు ఆ పైలట్‌ను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించారు. ఆగస్టు 4న ఫుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానం గాల్లో తీవ్రమైన కుదుపులకు లోనైంది. ఈ ఘటనలో విమానం ఒక్కసారిగా 300 అడుగుల కిందకు పడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో నలుగురు క్యాబిన్ సిబ్బందితో సహా మొత్తం 17 మంది గాయపడ్డారు. దీనిని అధికారులు ఒక ప్రమాదంగా వర్గీకరించి దర్యాప్తు ప్రారంభించారు. విమానం ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఆదేశాల మేరకు పైలట్‌లకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొదట జరిపిన బ్రీత్ ఎనలైజర్ టెస్టులో నెగెటివ్ వచ్చినప్పటికీ, రక్తం, మూత్ర నమూనాలను పరీక్షించగా 30 ఏళ్ల వయసున్న కెప్టెన్ శరీరంలో సైకోయాక్టివ్ పదార్థాలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలిందని సమాచారం. ఫలితాలను నిర్ధారించుకునేందుకు శాంపిల్స్‌ను సర్టిఫైడ్ ల్యాబ్‌కు పంపించారు. అవసరమైతే హెయిర్ శాంపిల్స్ కూడా తీసుకునే అవకాశం ఉంది. ఈ వ్యవహారంపై ఎయిరిండియా స్పందిస్తూ, ప్రొటోకాల్స్ ప్రకారం పైలట్‌కు పోస్ట్–ఫ్లైట్ స్క్రీనింగ్ నిర్వహించిన విషయం వాస్తవమేనని, అయితే పరీక్షా ఫలితాలను తమతో ఇంకా పంచుకోలేదని తెలిపింది. కాబట్టి ఈ అంశంపై తాము ఇప్పుడే వ్యాఖ్యానించలేమని పేర్కొంది.

## పట్నా హైకోర్టు సీజేగా తెలుగు తేజం జస్టిస్ కామేశ్వరరావు!

**సుప్రీంకోర్టు కొలీజియం నుంచి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు**

**జస్టిస్ కామేశ్వరరావుది ఏపీలోని కోనసీమ జిల్లా**

**మరో మూడు హైకోర్టులకు కూడా కొత్త సీజేల పేర్ల ప్రతిపాదన**

**త్వరలో రాష్ట్రపతి ఆమోదం, కేంద్రం నుంచి ఉత్తర్వులు**



ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయమూర్తి జస్టిస్ వల్లూరి కామేశ్వరరావుకు కీలక పదవి లభించనుంది. పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన పేరును సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం.. పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి తాజాగా కేంద్ర ప్రభుత్వానికి పలు సిఫారసులు పంపింది. కొలీజియం సిఫారసుల ప్రకారం.. జస్టిస్ కామేశ్వరరావుతో పాటు, బాంబే హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర విఠల్‌రావు ఘుగేను కలకత్తా హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్‌చంద్ర త్రిపాఠిని బాంబే హైకోర్టుకు, పంజాబ్–హరియాణా హైకోర్టు తాత్కాలిక సీజే జస్టిస్ అశ్వినీకుమార్ మిశ్రాను అదే హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తులుగా నియమించాలని ప్రతిపాదించింది. ఈ సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత, కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తుంది. జస్టిస్ కామేశ్వరరావు 1965లో ఏపీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జన్మించారు. ఆయన స్వగ్రామం రాజోలు మండలం పొన్నమండ. తండ్రి ఉద్యోగ రీత్యా ఢిల్లీలో స్థిరపడటంతో, ఆయన విద్యాభ్యాసం, న్యాయవాద వృత్తి అక్కడే కొనసాగింది. 2013లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన, 2015లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. గతంలో కర్ణాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కూడా సేవలు అందించారు. తెలుగు వ్యక్తికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అవకాశం రావడంపై ఆయన స్వస్థలం కోనసీమ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన హక్కులకు చంద్రబాబు భరోసా

మరింత విస్తరించనున్నామని చంద్రబాబు చెప్పారు. పాడేరులో వైద్యకళాశాల అందుబాటులోకి వచ్చిందని, మరికొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో బహుళ వైద్య ప్రత్యేకతల ఆసుపత్రులను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా వంటి సమస్యలను నియంత్రించేందుకు వైద్యపరమైన చర్యలను విస్తృతం చేస్తామని తెలిపారు. మారుమూల గిరిజన ఆవాసాలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని సీఎం అన్నారు. వేలాది ఆవాసాలను రహదారులతో అనుసంధానిస్తున్నామని, ప్రతి ఇంటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, సౌరవిద్యుత్తు వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. వైద్య అత్యవసర పరిస్థితుల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేలా అంబులెన్స్ సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తరిస్తామని వెల్లడించారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం, గిరిజన సంస్థలు, ప్రైవేటు సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. ఈ దిశగా పలు సంస్థలతో ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా వేలాది మంది గిరిజనులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. హక్కుల పరిరక్షణతో పాటు విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఆదాయం పెంపు ద్వారా గిరిజన సమాజాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏపీ యువ ఇంజనీర్ దుర్మరణం

**ఉద్యోగంలో చేరిన ఐదు నెలలకే ఈ దుర్ఘటన**

**మృతుడు తిరుపతి జిల్లా చిట్వేల్ మండలానికి చెందిన దిలీప్‌కుమార్**

**మృతదేహం తరలింపునకు ఐదు రోజులు పట్టే అవకాశం**




అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించి, ఉద్యోగంలో స్థిరపడి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడనుకున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది. తిరుపతి జిల్లా చిట్వేల్ మండలం జట్టివారిపల్లె గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ (26) అమెరికాలో జరిగిన కారు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఉన్నత చదువుల కోసం మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లిన దిలీప్, కెంట్ స్టేట్ యూనివర్సిటీలో చదువు పూర్తి చేసి ఐదు నెలల క్రితమే ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. తన స్నేహితుడిని విమానాశ్రయంలో దించి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఒహాయో రాష్ట్రంలోని మాసిడోనియా ప్రాంతంలో దిలీప్ ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వేగంగా వచ్చిన ఓ పికప్ ట్రక్కు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దిలీప్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. దిలీప్ మరణవార్త తెలియగానే జట్టివారిపల్లెలోని ఆయన తల్లిదండ్రులు బంగటవుల శ్రీహరి, చాముండి కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రస్తుతం అమెరికాలో వారాంతపు సెలవులు కావడంతో, దిలీప్ భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడానికి మరో ఐదు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని సమాచారం. ఈ విషాద ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ స్పందించింది. మృతుడి కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, భౌతికకాయాన్ని భారత్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు వెల్లడించారు.

## హర్మూజ్ జలసంధిపై వీడని ఉత్కంఠ.. అమెరికా, ఇరాన్‌ల పరస్పర విరుద్ధ ప్రకటనలు

అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేందుకు అమెరికా, ఇరాన్, ఒమన్ మధ్య ఒక ఒప్పందం కొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి కూడా స్పందించారు. హర్మూజ్ జలసంధిలో తాత్కాలిక సముద్ర మార్గం ఏర్పాటుపై ఒమన్‌తో తాము ఒక ఒప్పందానికి చాలా దగ్గరగా ఉన్నామని తెలిపారు. ఇరు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించడం ఆపేంత వరకు ఆ దేశంతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని అరాఘ్చి ఆదివారం టెహ్రాన్‌లో స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలు గత కొన్ని రోజులుగా పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గత మంగళవారం ఆయన హెచ్చరించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్‌తో తాము చాలా మంచి చర్చలు జరుపుతున్నామని చెప్పారు. కానీ, వాషింగ్టన్‌తో ఎలాంటి చర్చలు జరగడం లేదని టెహ్రాన్ వెంటనే ఖండించింది. సోమవారం కూడా ట్రంప్ మాట్లాడుతూ.. "శిరచ్ఛేదం చేసే ముందు ఇరాన్‌కు ఇదే చివరి అవకాశం" అని తీవ్రంగా హెచ్చరించారు. హర్మూజ్ జలసంధిని రేపటికల్లా తెరిచేలా చర్చలు జరుగుతున్నాయని చెప్పినప్పటికీ, ఇరాన్ దానిని తోసిపుచ్చింది.

# ఘనంగా ఆదివాసీ దినోత్సవం









గుంటూరు, ఆగస్టు 9( స్పంద న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో గల శంకరన్ సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీల సమస్యలు వాటి పరిష్కారాలను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడుతూ దేశం కోసం, స్వాభిమానం కోసం ప్రాణాలు అర్పించిన ఎంతోమంది ఆదివాసి నాయకుల గురించి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బీర్సా ముండా, మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు వంటి ఎంతోమంది పోరాట యోధులను స్పందించుకుందామన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి, సహకారం గురించి లోతుగా ఆలోచించి, సరైన సమయంలో సహాయం అందించిన నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జన్ – మాన్ పథకం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు ఉపయోగపడేలా రోడ్లు, జలజీవన్ మిషన్ ద్వారా నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు రచించి, అమలు చేసిన నాయకులు మోదీ అన్నారు. అరకులో పండే కాఫీని దేశంలోని ఎన్నో ప్రాంతాలకు అందజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఫేజ్ – 1లో సుమారు 625 గ్రామాలకు రోడ్లు అందించారని, రెండో దశలో రూ.1,120 కోట్లతో రోడ్లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. గిరిజన నాయకులు తమకు కావాల్సిన రేషన్ కార్డులు, హౌస్ రిజిస్ట్రేషన్ పట్టాలు, అలాగే గిరిజన్ భవన్ సౌకర్యాలను అడిగారని, అడిగిన సౌకర్యాలను వీలైనంత త్వరగా అందించే ప్రయత్నం చేస్తామన్నారు. గుంటూరు జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జిజిహెచ్ హాస్పిటల్ లో వందల కోట్ల నిధులతో పరిపూర్ణ సౌకర్యాలు అందజేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రోడ్లన్నింటినీ కూటమి ప్రభుత్వం వచ్చాక చక్కగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 2014 – 19 సమయంలో వేసిన రోడ్లు మినహా గత ప్రభుత్వంలో రోడ్లను పట్టించుకున్నది లేదని అన్నారు. గిరిజనులకు కావాల్సిన విద్య, వసతిగృహాలు, సంక్షేమ హాస్టల్ లకు కావాల్సిన సౌకర్యాలు పై పూర్తి అవగాహన ఉందని, ఆ సమస్యలను తీర్చేందుకు నేను, కలెక్టర్ పూర్తిగా నిమగ్నమై పనిచేస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న రూ. 30 కోట్ల నిధులతో ఆయా సమస్యలను తీర్చే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. పట్టణాలు ఎంత అందంగా ఉంటాయో అంతకుమించి గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వీబీ జి రామ్ జి పథకం ద్వారా అందరికీ సకల సౌకర్యాలు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా.. మీ మీ సమస్యలను పరిష్కరించగల శక్తి ఆయా నాయకులకు ఉందా లేదా! అని తెలుసుకొని, ఆ నాయకులు పనిచేసేవారా! నటించేవారా! పనిచేయగల సమర్థత ఉందా లేదా! అని దగ్గరుండి గమనించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ నీరు, భూమి, అడవిని నమ్ముకుని ఆదివాసీల సమాజం నివసిస్తుందన్నారు. ఆదివాసీల సంప్రదాయాలు బతికున్నాయంటే అందుకు కారణం వారు పాటిస్తున్న విధివిధానాలు మాత్రమే కారణం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ – 2047 లక్ష్యం కూడా నెరవేరుతోందన్నారు.

శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గిరి పుత్రులు సంస్కృతి సంప్రదాయాలకు వారసులు అన్నారు. అడవి బిడ్డల హక్కులు, సంప్రదాయాలను నిలబెట్టాలనే ఉద్దేశంతోనే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక పథకాలు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఆదివాసీలు ముందుకు సాగాలని, జీవన విధానంలో ఎదగాలని ఆకాక్షించారు.

జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు గొప్ప సంపదలు అన్నారు. గిరిజన ప్రాంతంలో పనిచేయడం జరిగిందని, అప్పటి ఉద్యోగ జీవితం గొప్ప సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీను నాయక్, మేడా రామకృష్ణ, బాపట్ల ఏసుబాబు, చంద్రనాయక, కట్ట వెంకటేశ్వర్లు, కే కోటయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీమతి వందనాల దేవి, స్థానిక నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ సోమవారం
## మండల, జిల్లా స్థాయిలో పి.జి.ఆర్.ఎస్
### పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100
### టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి ఆర్జీల వివరాలు తెలుసుకోవచ్చు



గుంటూరు, ఆగస్టు 9( స్పంద న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల స్థాయిలోను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి ఆర్జీల వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. మీ కోసం వెబ్ సైట్ లో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు నేరుగా సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు సమర్పించవచ్చని లేదా మీ కోసం వెబ్ సైట్ Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకొని, ఆర్జీల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు.

## 11న గుంటూరులో కిసాన్ మేళా

గుంటూరు, ఆగస్టు 9( స్పంద న్యూస్) : దేశంలో ఎల్–నినో (El-Nino) వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షపాతం అసాధారణంగా ఉండే అవకాశం ఉంది. దీనివల్ల పంటల దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, రైతులకు సకాలంలో సరైన అవగాహన మరియు శాస్త్రీయ సూచనలు అందించడం అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి అన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో లికిసాన్ మేళా – వర్క్‌షాప్ ను 11వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమ వివరాలు ఈ క్రింది విధంగా ఉంటుందని తెలిపారు. తేదీ : 11.08.2026, మంగళవారం, సమయం : ఉదయం 10:00 గంటల నుండి , వేదిక : కృష్ణ ఆడిటోరియం, ప్రాంతీయ పరిశోధనా స్థానం, లాం ఫామ్, గుంటూరు

**కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు:**

1. ఎల్–నినో పరిస్థితులు – ప్రస్తుత వాతావరణ స్థితి మరియు రాబోయే రోజుల్లో పంటలపై పడే ప్రభావాలపై అవగాహన. 2. పంటల వారీగా మరియు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తల సూచనలు – వరి, పత్తి, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు మరియు ఉద్యాన పంటలకు సంబంధించి నీటి యాజమాన్యం, ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, ప్రత్యామ్నాయ పంటల ఎంపికపై శాస్త్రవేత్తల సూచనలు. 3. రైతు – శాస్త్రవేత్తల ముఖాముఖి చర్చ – రైతులు తమ సందేహాలను నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అధికారులతో చర్చించి పరిష్కార సూచనలు పొందే అవకాశం. 4. ప్రదర్శనలు – కొత్త రకాల విత్తనాలు, సూక్ష్మ సేద్య పరికరాలు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాల ప్రదర్శన. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఖఎఖ శాస్త్రవేత్తలు, మరియు ఆత్మ,వ్యవసాయ,పశు సంవర్ధక, ఉద్యానవన , మత్స్య, పట్టుపరిశ్రమ శాఖల అధికారులు పాల్గొని రైతులకు సాంకేతిక మార్గదర్శకం అందిస్తారు. కావున గుంటూరు జిల్లా రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, అందరూ ఈ కిసాన్ మేళా కు అధిక సంఖ్యలో హాజరై, శాస్త్రవేత్తల చర్చలో పాల్గొని, పంట సాగుకు అనుకూలమైన సూచనలను తెలుసుకొనుట ద్వారా ఎల్–నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనీ పంటలను కాపాడుకోవాలని కోరడమైనది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరొక్కసారి విజ్ఞప్తి.



## తాడేపల్లి రూరల్ మండల
## బీజేపీ అధ్యక్షుడిగా కనసాని శ్రీనివాసరావు

తాడేపల్లి ఆగస్టు 9 (స్పంద న్యూస్): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తాడేపల్లి రూరల్ మండల అధ్యక్షుడిగా కనసాని శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆయన నియామకాన్ని ప్రకటించారు. తాడేపల్లి రూరల్ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా తిరుపతిరావు సూచించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఈ సందర్భంగా కనసాని శ్రీనివాసరావు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ బీఎల్ఏ–1 పంచమర్తి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు, తాడేపల్లి మండల ఇన్‌చార్జి టంకసాల ఈశ్వర్ నాయుడు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వై.వి. సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లూరు శివరామకృష్ణతో పాటు సుబ్బారావు, నాగార్జున, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం: ఆగస్టు 09, ( స్పంద న్యూస్):: ఈ నెల 10వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం –ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.



# బాపట్ల: బాపట్ల రైల్వే స్టేషన్‌లో పునఃప్రారంభమైన లిఫ్ట్ సేవలు



## ఎంపీ గారి పిలుపునకు తక్షణమే స్పందించి పరిష్కరించిన రైల్వే అధికారులు

బాపట్ల ఆగస్టు 9 ( స్పంద న్యూస్ ):: బాపట్ల రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన లిఫ్ట్ మరమ్మతు పనులు పూర్తయి, తిరిగి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఇటీవల నిర్వహించిన "డయల్ యువర్ బాపట్ల ఎంపీ" కార్యక్రమంలో ఒక ప్రయాణికుడు బాపట్ల రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల వృద్ధులు, మహిళలు మరియు దివ్యాంగులు ప్లాట్‌ఫామ్‌లు మారేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ గారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించిన లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి, లిఫ్ట్ మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎంపీ గారి పిలుపునకు స్పందించిన రైల్వే అధికారులు వెంటనే రంగంలోకి దిగి, లిఫ్ట్ సమస్యను పరిష్కరించారు. ప్రస్తుతం లిఫ్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ప్రజా సమస్యపై వెంటనే స్పందించి, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసిన సంబంధిత రైల్వే అధికారులకు మరియు సిబ్బందికి ఎంపీ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## అమ్మవారి సేవలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 8 (స్పంద న్యూస్ ) : విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) దర్శనమునకు కుటుంబ సమేతంగా విచ్చేయగా ఆలయ చైర్మన్ గాంధీ ఆలయ కార్య నిర్వహణ అధికారి సీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చెయ్యగా ఎంపీ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేద పండితులు వేద మండపంలో ఆశీర్వచనం అందించినా అనంతరం కార్యనిర్వాహణాధికారి పాలకమండలి చైర్మన్ పార్లమెంటు సభ్యులకు అమ్మవారి తీర్థ,ప్రసాదము, శేష వస్త్రము, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రతి ఇంటిపై తిరంగా ఎగరాలి

### దేశభక్తి, జాతీయ ఐక్యతకు జాతీయ పతాకం ప్రతీక
### "హర్ ఘర్ తిరంగా -హర్ దిల్ తిరంగా" స్ఫూర్తిని చాటాలి: కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్







గుంటూరు ఆగస్టు 9 (స్పంద న్యూస్): జాతీయ పతాకం ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి, దేశభక్తికి, ఐక్యతకు ప్రతీక అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా గుంటూరులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజ్ఞాన్ మందిరం వద్ద ప్రారంభమైన తిరంగా యాత్ర మార్కెట్ సెంటర్, లిబర్టీ, కృష్ణమహల్ థియేటర్ రోడ్డు మీదుగా నాజ్ సెంటర్ వరకు సాగింది. సుమారు 200 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ నిర్వహించిన ఈ యాత్రలో పాల్గొన్న వారు "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" నినాదాలతో దేశభక్తిని చాటారు. జాతీయ జెండాలతో నగర వీధులు సందడిగా మారాయి.

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరంగా కేవలం ఒక జెండా కాదని, అది భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి, సైనికుల త్యాగాలకు, 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశ ప్రజల్లో జాతీయ భావన, దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా ముందుకు సాగుతోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతను ప్రతి పౌరుడు తన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**యువత దేశానికి వెన్నెముక**

యువతే దేశానికి వెన్నెముక అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం అమరులైన మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవాలని, వారి త్యాగాల గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాలని సూచించారు. యువత పెద్ద సంఖ్యలో జాతీయ కార్యక్రమాల్లో పాల్గొని దేశం పట్ల తమ బాధ్యతను చాటుకోవాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి "హర్ ఘర్ తిరంగా -- హర్ దిల్ తిరంగా" స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.

**ప్రతి గుండెలో దేశభక్తి వెలగాలి**

రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ తిరంగా భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. జాతీయ పతాకం కోసం లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. ప్రతి భారతీయుడి ఇంటిపై తిరంగా ఎగరాలని, ప్రతి గుండెలో దేశభక్తి వెలగాలని ఆకాంక్షించారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి పౌరుడి జాతీయ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. భాషలు, ప్రాంతాలు, సంప్రదాయాలు వేరైనా భారతీయులందరినీ ఏకం చేసేది జాతీయ పతాకమేనని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయ భేదాలకు అతీతంగా దేశం కోసం అందరూ ఒక్కటిగా నిలవాలని పిలుపునిచ్చారు.

**యువత సమాజ సేవలో ముందుండాలి**

తూర్పు ఎమ్మెల్యే నజీర్ మహమ్మద్ మాట్లాడుతూ యువత చేతిలో జాతీయ పతాకం ఉంటే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. సోషల్ మీడియాలో దేశభక్తి సందేశాలు పంచుకోవడంతో పాటు సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రోత్సాహం, అవినీతి వ్యతిరేక కార్యక్రమాల్లోనూ యువత ముందుండాలని సూచించారు.

**ప్రతి మంచి పని దేశ సేవే**

పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ దేశాన్ని విమర్శించడం సులభమని, దేశాన్ని నిర్మించడం కష్టమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించినప్పుడే నిజమైన దేశభక్తి నిరూపితమవుతుందని తెలిపారు. ఇల్లు శుభ్రంగా ఉంచడం నుంచి ప్రజా ఆస్తులను కాపాడటం వరకు ప్రతి మంచి పని దేశ సేవేనని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

**భారీగా పాల్గొన్న ఎన్డీఏ కూటమి శ్రేణులు**

తిరంగా యాత్రలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీల, తిరంగా ర్యాలీ రాష్ట్ర కన్వీనర్ గుడిసె దేవానంద్, కో-కన్వీనర్లు శివారెడ్డి, సాయి లోకేష్, డాక్టర్ మండూరి వెంకట రమణ, బిట్ర శివన్నారాయణ, కొత్తూరు వెంకట సుబ్బారావు, ఈదర శ్రీనివాసరెడ్డి, వెలగలేటి గంగాధర్, పాలపాటి రవికుమార్, ఆవుల నాగేంద్ర యాదవ్, డాక్టర్ టి.వి. రావు తదితరులు పాల్గొన్నారు. తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ చరక కుమార్ గౌడ్, కో-కన్వీనర్లు క్రిష్టిపాటి నారాయణరెడ్డి, మేడూరి యశ్వంత్‌తో పాటు నాయకులు వై.వి. సుబ్బారావు, షేక్ ఫైరోజ్, నడ్డి నాగమల్లేశ్వరి, హరి పావని, భజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, సాధు రామకృష్ణ, కఠారి వాసుదేవ నాయుడు, సురేష్ జైన్, మంత్రి సుగుణ, మేరీ సరోజిని, విమలాదేవి, విజయలక్ష్మి, దానబోయిన శివయ్య, వీర మణింద్ర, ఆమతి వెంకట రమణ, డాక్టర్ రాధా మాధవి, తుంగ యశ్వంత్, తురక రామారావు, షేక్ రఫీ, అబ్దుల్ ఖుద్దూస్, గౌస్ పీరా, షేక్ ఫర్హానా, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాయితీ ప్రదీప్, కంతేటి బ్రహ్మయ్య, మేకల లక్ష్మణ్, రావుల రాజశేఖర్, మొవ్వ నరేష్, మల్లాల లక్ష్మణ్, చింతలపూడి సురేష్, మలిశెట్టి పవన్, పెసల వెంకటేష్, బెహర గాయత్రి, గొర్ల నాగమల్లేశ్వరి, చిరతన గండ్ల భూలక్ష్మి, లంక రవి, గాలేటి బాబు, సిద్దే సురేష్, నంద కిషోర్, కనసాని శ్రీనివాసరావు, రాజేష్ నాయుడు, అప్పిశెట్టి రంగా, రాచముల్లు భాస్కర్, పోతురాజు వేంకటేశ్వర్లు, శేషగిరి, కామేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగా యాత్రను విజయవంతం చేశారు.

# 16న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ

మంగళగిరి ఆగస్టు 9 ( స్పంద న్యూస్):: మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్లోని రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది వాకా రామ్ గోపాల్ గౌడ్ కార్యాలయంలో ఆదివారం తెనాలిలో స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఈనెల 16వ తేదీన ఆవిష్కరించే స్వర్గీయ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామ్ గోపాల్ గౌడ్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం రామ్ గోపాల్ గౌడ్ మాట్లాడారు. ఈనెల 16న తెనాలి ట్యాంక్ బండ్ పైన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు అధ్యక్షతన జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ లచ్చన్న విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరవుతారన్నారు. జిల్లా, నియోజకవర్గంలోని గౌడ సంఘీలు పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ కన్వీనర్ తుళ్లూరు శ్రీనివాసరావు, చెన్ను శ్రీనివాసరావు, మంగళగిరి గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, పట్టణ అధ్యక్షులు యేనుమల నరసింహారావు, నాయకులు తాతా సాంబశివరావు, లచ్చి తులసి దాస్, తాతా కోటయ్య, యేమినేని రామ్మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ DCP షిరీన్ బేగం కుమార్తె మృతి

గుంటూరు ఆగస్టు 9 ( స్పంద న్యూస్): గుంటూరు సమీపంలోని ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె షేక్ ఆసిఫా (24) దుర్మరణం పాలయ్యారు. విజయవాడ నుండి బాపట్ల జిల్లాలోని చీరాల బీచ్‌కు ఐదుగురు ప్రయాణికులతో వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు, లారీ పరస్పరం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో షేక్ ఆసిఫా అక్కడికక్కడే మృతి చెందగా, కారులోని మిగిలిన నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. కన్నకూతురు మరణవార్త విన్న డీసీపీ షిరీన్ బేగం తీవ్ర దిగ్భ్రాంతికి లోనై స్పృహ తప్పి పడిపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంతో ఆమె కుటుంబంలోనూ, పోలీస్ శాఖలోనూ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# 'లోక్‌తంత్ర సేనానీ'లకు ఉచిత బస్సు ప్రయాణం, వైద్యం.. బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

## ఎమర్జెన్సీ బాధితులకు నెల నెలా రూ.10,000 భత్యం

**ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం**

**'లోక్‌తంత్ర సేనానీ'లను సత్కరించిన సీఎం సువేందు అధికారి**

**సేనానీలు మరణిస్తే వారి జీవిత భాగస్వామికి ప్రయోజనాలు**

**పాఠ్యపుస్తకాల్లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను చేర్చనున్నట్టు ప్రకటన**



పశ్చిమ బెంగాల్‌లో 'లోక్‌తంత్ర సేనానీ'లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. వారికి నెల నెలా రూ.10,000 భత్యం, ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సాయం అందిస్తామని ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయం 'నబన్న'లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. 1975-77 మధ్య దేశంలో విధించిన అంతర్గత ఎమర్జెన్సీ సమయంలో 'ఎంఐఎస్ఏ', 'డీఐఆర్' వంటి చట్టాల కింద జైలుకు వెళ్లిన వారిని 'లోక్‌తంత్ర సేనానీ'లుగా గుర్తిస్తున్నారు. ఈ సందర్భంగా 325 మంది సేనానీలను సీఎం సువేందు అధికారి ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరికి రాగి పతకాన్ని బహూకరించారు. ఒకవేళ సన్మానం అందుకున్న వ్యక్తి జీవించి లేకపోతే, వారి భర్త లేదా భార్య ఈ ప్రయోజనాలను పొందుతారని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం సువేందు అధికారి మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ నాటి క్లిష్ట పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. "ఆ సమయంలో దేశవ్యాప్తంగా లక్ష మందిని జైళ్లలో పెట్టారు. వారిలో కనీసం 5,000 మంది బెంగాల్‌లోనే ఉన్నారు. అప్పుడు జైలు చీకటిలో జీవితాలు గడిపిన వారి త్యాగాల వల్లే ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ వ్యవస్థ, ఓటు హక్కు కాపాడబడ్డాయి" అని ఆయన అన్నారు. అలాగే, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను సీఎం స్మరించుకున్నారు. గతాన్ని ఉద్దేశిస్తూ, జాతీయవాదం, దేశభక్తి, సంప్రదాయ సంస్కృతిని చెరిపేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ముఖర్జీ సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఆగస్టు 13న శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కమిటీ ద్వారా శ్యామ ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలను, బెంగాల్ విభజనకు సంబంధించిన సరైన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని సీఎం తెలిపారు.

## బ్రుందావన్ గార్డెన్స్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



గుంటూరు ఆగస్టు 9 (స్పంద న్యూస్): రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గుంటూరు నగరంలోని బ్రుందావన్ గార్డెన్స్ 1వ లైన్ నుంచి 7వ లైన్ వరకు సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పటాన్ హుస్సేన్ ఖాన్, టౌన్-2 సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. గురవయ్య సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి శాఖ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం, ఆగస్టు 10, 2026





# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి

తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం!

**ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.**



భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్సిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు


### ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి

న్యూఢిల్లీ: భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ %ఖూఖవీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏమిటీ ఫెంగల్? ఎందుకు ఈ అలజడి?

తపాను పేరు చెబితే వణికిపోతాం. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధమైంది. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత దీని వల్ల 7 రాష్ట్రాల్లో వినాశనం కలగవచ్చు. ఈ క్రమంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలు, స్కూళ్లను మూసివేశారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచనలు జారీ చేశారు.

ఈ తుపాను నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ఈ నగరాల్లో ఎలాంటి పరీక్షలు లేదా కోచింగ్ తరగతులు ఉండవు. తమిళనాడు ప్రభుత్వం నవంబర్ 30 మధ్యాహ్నం నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్ , పాత మహాబలిపురం రోడ్ సహా ప్రధాన రహదారులపై ప్రజా రవాణా సేవలను నిలిపివేసింది. బీచ్‌కి దగ్గరగా వెళ్లే రహదారులు తాత్కాలికంగా మూసివేయ బడతాయి. ÷ంగల్ తుపాను సంభవించిన నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా నవంబర్ 30న తమ ఉద్యోగులను ఇంటి నుంచి పని చేసేందుకు అనుమతించాలని ఐటీ కంపెనీలకు ప్రభుత్వం సూచించింది. తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,229 సహాయ శిబిరాలను



వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. శనివారం తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలు, కళాశాలలు బంద్ చేశారు. వర్షాకాలం ముగిసిన తర్వాత భారతదేశాన్ని ప్రభావితం చేసే రెండవ తుఫాను ఇది కావడం విశేషం. అంతకుముందు అక్టోబర్ చివరి రోజుల్లో తుపాను దానా వచ్చింది. ఇది ఒడిశా, మహారాష్ట్రలో విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు నవంబర్ నెలలో ఫెంగల్ తుఫాను విధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. దీని కారణంగా ప్రస్తుతం మొత్తం 7 రాష్ట్రాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో తమిళనాడు, పుదుచ్చేరి ప్రభుత్వాలు సహాయ శిబిరాలు ఏర్పాటు చేశాయి. చెన్నై, తిరువళ్లూరు, ఏర్పాటు చేసింది. తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో ఇప్పటి వరకు 164 కుటుంబాలకు చెందిన 471 మందిని సహాయక కేంద్రాల్లో ఉంచారు. చెన్నై, కడలూరు, మైలదుత్తురైలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు మోటార్ పంపులు, జనరేటర్లు, పడవలతో సహా అవసరమైన పరికరాలను కూడా మోహరించారు. ఫెంగల్ ప్రభావంతో తమిళనాడుతో పాటు ఏపీలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. !


ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం, ఆగస్టు 10, 2026

# ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500 కి.మీ.. మార్కెట్‌ను ఊపేయబోతున్న మారుతీ, టయోటా మోడల్స్ ఇవే!



భారతీయ ఆటో మొబైల్ రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన దిగ్గజ సంస్థలు మారుతీ సుజుకీ టయోటా రాబోయే ఏడాది కాలంలో సరికొత్త మోడళ్లతో భారత మార్కెట్‌పై దండయాత్రకు సిద్ధమవుతున్నాయి. ఒకవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరచుకోవడానికి మారుతీ సుజుకీ వేగంగా పావులు కదుపుతుంటే, మరోవైపు అత్యంత విజయం సాధించిన తన వీూఎ మోడల్‌ను సరికొత్తగా నవీకరించే పనిలో టయోటా బిజీగా ఉంది. ప్రముఖ వెబ్ సైట్ గాడివాడి కథనం ప్రకారం ఈ రాబోయే వాహనాల్లో ఇప్పటికే కొన్ని మోడళ్లు రోడ్లపై టెస్టింగ్ జరుపుకుంటూ స్పై షాట్లలో దర్శనమివ్వగా, మరికొన్ని మోడళ్లు త్వరలోనే భారతీయ మార్కెట్లో అధికారికంగా అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. భారతీయ కార్ల ప్రియుల దృష్టిని ఆకర్షించబోతున్న ఆ 4 ప్రముఖ మోడళ్ల సమగ్ర వివరాలు ఇక్కడ పరిశీలిద్దాం. మారుతీ సుజుకీ సంస్థ తన ఎలక్ట్రిక్ ప్రణాళికలను కేవలం ఈ-విటారా మోడల్‌కే పరిమితం చేయడం లేదు. సంస్థ అంతర్గతంగా 'వీజ' అనే కోడ్ నేమ్‌తో ఒక పూర్తి స్థాయి ఆల్-ఎలక్ట్రిక్ వీూఎ వాహనాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ఎలక్ట్రిక్ 2027 నాటికి భారత రహదారులపైకి వచ్చే అవకాశం ఉంది. ట్రాఫిక్ పోలీసులు నా బండి ఆపితే ఏం చూపిస్తానంటే..! జనానికి ఇదేనా రోజా మీరు నేర్పించేది. పెద్ద బ్యాటరీ ప్యాక్ సహాయంతో ఇది ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఏకంగా 500 కిలోమీటర్ల సుదీర్ఘ డ్రైవింగ్ రేంజ్ ఇస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ కారులో పెద్ద టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ మరియు టాప్ వేరియంట్లలో లెవెల్-2 (అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్) వంటి అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లు లభించే అవకాశం ఉంది. సబ్‌కాంప్యాక్ట్ క్రాసోవర్ విభాగంలో భారీ విజయం సాధించిన మారుతీ ఫ్రాంక్స్ త్వరలోనే సరికొత్త లుక్‌లో మెరిసేందుకు సిద్ధమవుతోంది. నివేదికల ప్రకారం మారుతీ ఫ్రాంక్స్ ఫేస్‌లిఫ్ట్ సెప్టెంబర్ 5, 2026న అధికారికంగా అరంగేట్రం చేయనుంది. ఈ కొత్త ఫ్రాంక్స్ ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో సుజుకీ స్వదేశీ సాంకేతికతతో సొంతంగా అభివృద్ధి చేసిన 'స్ట్రాంగ్-హైబ్రిడ్' సిస్టమ్‌ను పరిచయం చేయనున్నారు. దీనిని పరిచితమైన 1.2-లీటర్ ్ర-సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌తో జత చేస్తారు. దీనివల్ల ఈ కారు లీటరుకు అత్యధిక ఇంధన పొదుపును (మైలేజ్) అందిస్తుందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 1.0-లీటర్ బూస్టర్‌జెట్ టర్బో-పెట్రోల్ ఇంజిన్ కూడా అందుబాటులో కొనసాగే అవకాశం ఉంది. అయితే అధికారిక ఇంజిన్ లైనప్‌ను కంపెనీ త్వరలోనే స్పష్టం చేయనుంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, 360-డిగ్రీ కెమెరా, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో మరియు యాపిల్ కార్‌ప్లే, వెంటిలేటెడ్ సీట్లు మరియు ఎక్కువ వేరియంట్లలో ప్రామాణికంగా ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగంలో తిరుగులేని రాజారావుగా వెలుగుతున్న మారుతీ బలేనో నెక్స్ట్-జెనరేషన్ అవతార్ 2027 కాలంలో మార్కెట్లోకి అడుగుపెట్టే అవకాశం ఉంది. ప్రస్తుత తరం మోడల్ పరిచయమైనప్పటి నుండి బలేనో సాధిస్తున్న విజయ పరంపరను దృష్టిలో ఉంచుకుని కంపెనీ దీని డిజైన్, ఫీచర్లలో సమూల మార్పులు చేయబోతోంది. ఇంటీరియర్, క్యాబిన్: క్యాబిన్ లోపల పూర్తిగా రీడిజైన్ చేసిన డాష్‌బోర్డ్, పెద్ద సైజు ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫుల్లీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ కెమెరా సిస్టమ్ తదితర ప్రీమియం సౌకర్యాలు రానున్నాయి. భారతదేశంలో ప్రాచుర్యం పొందిన టయోటా ఇన్నోవా హైక్రాస్ మోడల్ కూడా ఫేస్‌లిఫ్ట్ రూపంలో 2027 నాటికి సరికొత్తగా సిద కొత్త ఇన్నోవా హైక్రాస్ ఫేస్‌లిఫ్ట్‌లో సరికొత్త ఫ్రంట్ ఫాసియా, అప్‌డేట్ చేసిన రాజుణ లైటింగ్, మోడరన్ బంపర్లు, కొత్త డిజైన్ కలిగిన అలాయ్ వీల్స్ మరియు వెనుక భాగంలో చిన్నపాటి రీడిజైన్ మార్పులు చోటుచేసుకోనున్నాయి. రాబోయే 6 నుండి 12 నెలల్లో అలాగే 2027 ప్రారంభంలో రాబోతున్న ఈ 4 కార్లు భారతీయ ఆటో మొబైల్ విపణిలో పెను సంచలనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఎక్స్‌లో డబ్బులు సంపాదించవచ్చు... ఈ అర్హతలు ఉంటే చాలు



ఎక్స్ కొత్త "ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్ ప్రోగ్రామ్"ను ప్రారంభించింది. క్రియేటర్లకు ఆదాయ మార్గం, రెవెన్యూ షేరింగ్‌లో మార్పులు చేసింది. అర్హత, చెల్లింపు వివరాలు వెల్లడించింది. క్రియేటర్లకు కొత్త ఆదాయ మార్గాన్ని అందించేందుకు ఎక్స్ కొత్త "ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్ ప్రోగ్రామ్"ను ప్రారంభించింది. స్వయంగా వార్తలు అందించడం, తమ నైపుణ్యాన్ని పంచుకోవడం, విశ్లేషణలు ఇవ్వడం, సృజనాత్మక కంటెంట్ చేయడం, తమ అభిప్రాయాలను చెప్పడం వంటి వాటికి ఈ ప్రోగ్రామ్ ద్వారా క్రియేటర్లకు డబ్బు లభిస్తుంది. ఎక్స్‌లో ఇప్పటికే ఉన్న కంటెంట్‌ను మళ్లీ షేర్ చేయడం మాత్రమే కాకుండా, దానికి కొత్త విలువను జోడించే కంటెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ చెబుతోంది. బ్రేకింగ్ న్యూస్, నిపుణుల సూచనలు, ప్రత్యక్ష అనుభవాలు, సమాజంపై ప్రభావం చూపే కామెంటరీ వంటి కంటెంట్‌ను అందించే క్రియేటర్లను ప్రోత్సహించడమే ఈ కొత్త ప్రోగ్రామ్ ఉద్దేశం. ఈ ప్రోగ్రామ్ ఎలా పనిచేస్తుంది, ఎవరు అర్హులు, క్రియేటర్లకు డబ్బు ఎలా వస్తుంది, ఏ కంటెంట్‌ను ఒరిజినల్ కంటెంట్‌గా పరిగణిస్తారు అనే వివరాలను ఎక్స్ వెల్లడించింది. ఇప్పటి నుంచి రెవెన్యూ షేరింగ్ ప్రోగ్రామ్‌లో కొత్తగా చేరే దరఖాస్తులను ఎక్స్ స్వీకరించదు. ఇప్పటికే రెవెన్యూ షేరింగ్‌లో ఉన్న క్రియేటర్లు 2026 సెప్టెంబర్ 7 వరకు సంపాదన కొనసాగించవచ్చు. వారికి చివరిగా మూడు చెల్లింపులు వస్తాయి. ఆగస్టు 14, ఆగస్టు 28 తేదీల్లో సాధారణ చెల్లింపు షెడ్యూల్ ప్రకారం రెండు పేమెంట్లు వస్తాయి. సెప్టెంబర్ 7 వరకు వచ్చిన సంపాదనకు చివరి పేమెంట్ సెప్టెంబర్ 11న లేదా దాని చుట్టుపక్కల వచ్చే అవకాశం ఉంది. 2026 సెప్టెంబర్ 8 నుంచి ప్రస్తుతం రెవెన్యూ షేరింగ్‌లో ఉన్న సభ్యులకు కొత్త ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్ ప్రోగ్రామ్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం దశలవారీగా అందుతుంది. ఇందులో చేరాలంటే ప్రోగ్రామ్‌లో ఉన్న అర్హతలను పూర్తి చేయాలి. మీ అర్హతను ఎప్పుడైనా క్రియేటర్ స్టూడియోలో ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్‌లో చెక్ చేసుకోవచ్చు. మీరు ఇప్పటికే ఐడీ వెరిఫికేషన్ పూర్తి చేసి, అకౌంట్‌కు చెల్లింపులు తీసుకునే విధానాన్ని కనెక్ట్ చేసి ఉంటే, మళ్లీ ఆ ప్రక్రియ చేయాల్సిన అవసరం లేదు. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత, కొత్త ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్ ప్రోగ్రామ్ నిబంధనల ప్రకారం సంపాదన కొనసాగుతుంది. గతంలో ఏదైనా పాలసీ ఉల్లంఘన కారణంగా మీ అకౌంట్ మానిటైజేషన్ ప్రస్తుతం నిలిపివేసి ఉంటే, ఈ కొత్త ప్రోగ్రామ్‌లో చేరేందుకు మీరు అర్హులు కారు. ఒరిజినల్ కంటెంట్ తయారు చేయడానికి సమయం, శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకత అవసరం. అలాంటి కంటెంట్‌ను ఎక్స్‌లో అందించే క్రియేటర్లకు రివార్డులు ఇవ్వడమే ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. బ్రేకింగ్ న్యూస్ అందించే వారు, తమ నైపుణ్యాన్ని పంచుకునే వారు, కథలు చెప్పే వారు, ఎంటర్‌టైన్‌మెంట్ కంటెంట్ చేసే వారు, చర్చల్లో ఉపయోగకరమైన కొత్త కోణాన్ని తీసుకొచ్చే వారిని గుర్తించాలనుకుంటున్నామని ఎక్స్ చెబుతోంది. సింపుల్‌గా చెప్పాలంటే, ఎక్స్‌కు కొత్త విలువను తీసుకొచ్చే క్రియేటర్లకు రివార్డ్ ఇవ్వడమే ఈ ప్రోగ్రామ్ ఉద్దేశం.అర్హత ఉన్న క్రియేటర్లు తమ ఒరిజినల్ కంటెంట్ ద్వారా వచ్చే అర్హత కలిగిన ఇంప్రెషన్స్‌కు డబ్బు సంపాదిస్తారు. అకౌంట్, కంటెంట్ ప్రోగ్రామ్ నిబంధనలకు అనుగుణంగా ఉన్నంతకాలం ప్రతి రెండు వారాలకు పేమెంట్లు ఇస్తారు. ఈ కొత్త ప్రోగ్రామ్‌లో మొదటి పేమెంట్ 2026 ఆగస్టు 28న ఇస్తారు. సెప్టెంబర్ 8 లేదా ఆ తర్వాత అర్హత వచ్చినప్పుడు ఒరిజినల్ కంటెంట్ రివార్డ్స్‌లో చేరే ప్రస్తుత రెవెన్యూ షేరింగ్ క్రియేటర్లకు మొదటి పేమెంట్ 2026 సెప్టెంబర్ 25న వస్తుంది.

# గోల్డ్ లోన్ రూల్స్ మారాయా? ఎంత బంగారానికి, ఎంత లోన్ ఇస్తారో తెలుసా?



డబ్బు వస్తుంది? 50 గ్రాముల బంగారానికి ఎంత రుణం ఇస్తారు? కొత్త నిబంధనల్లో చాలామందికి తెలియని కీలక రూల్స్ ఉన్నాయి. అత్యవసర ఆర్థిక అవసరాలు వచ్చినప్పుడు చాలా మంది బంగారు నగలను విక్రయించడం కంటే వాటిని తాకట్టు పెట్టి గోల్డ్ లోన్ తీసుకోవడానికే ప్రాధాన్యం ఇస్తుంటారు. వ్యక్తిగత అవసరాలు, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి సందర్భాల్లో గోల్డ్ లోన్ వేగంగా నిధులు సమకూర్చే మార్గంగా మారింది. అయితే ఎంత బంగారం ఉంటే ఎంత రుణం లభిస్తుంది? బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఏ విధంగా విలువ నిర్ణయిస్తాయి? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న తాజా నిబంధనలు ఏమిటి? వంటి అంశాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. గోల్డ్ లోన్ మంజూరు చేసే ముందు కేవలం నగ బరువును మాత్రమే పరిగణనలోకి తీసుకోరు. ముందుగా నగలో ఉన్న రాళ్లు, డైమండ్లు, ఎనామెల్, మైనం, సోల్డర్ వంటి బంగారం కాని భాగాల బరువును పూర్తిగా తీసివేస్తారు. అనంతరం మిగిలిన స్వచ్ఛమైన బంగారం ఆధారంగా విలువను నిర్ణయిస్తారు. సాధారణంగా 18 క్యారెట్ల నుంచి 22 క్యారెట్ల మధ్య ఉన్న బంగారు నగలను మాత్రమే రుణానికి అర్హంగా పరిగణిస్తారు. 22ఖ బంగారం 91.6 శాతం స్వచ్ఛత, 18ఖ బంగారం 75 శాతం స్వచ్ఛత కలిగి ఉంటుంది. 18 క్యారెట్ల కంటే తక్కువ స్వచ్ఛత ఉన్న నగలను చాలా సంస్థలు తాకట్టు స్వీకరించవు. సూర్యగ్రహణం తర్వాత ఈ రాశులకు గోల్డెన్ డేస్.. ఈ 4 రాశుల వారికి పట్టిందల్లా బంగారమే! రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం సాధారణంగా ూశ్మీఅ్-శీ-ఖ్రీబవ (ూుఎ) నిష్పత్తి 75 శాతం వరకు ఉంటుంది. అయితే రూ.2.5 లక్షల వరకు ఉండే అర్హత గల గోల్డ్ లోన్లకు గరిష్టంగా 85 శాతం ూుఎ వర్తించవచ్చు. బంగారం విలువను నిర్ణయించేందుకు సాధారణంగా ×అఇఖుఅ దీబశ్రీశ్రీఅశీఅ ఖఅఇ జీవషవశ్రీశ్రీవతీం ూాంశీఎఱ్‌అశీఅ (×దీజీూ) ప్రకటించే రోజువారీ 22 క్యారెట్ల బంగారం ధర లేదా 30 రోజుల సగటు ధరను ఆధారంగా తీసుకుంటారు. ఉదాహరణకు, ఒక వ్యక్తి 50 గ్రాముల 22ఖ స్వచ్ఛమైన బంగారం తాకట్టు పెడితే, ఒక్క గ్రాము ధర రూ.7,200గా ఉంటే మొత్తం బంగారం విలువ రూ.3,60,000 అవుతుంది. దీనిపై 75 శాతం ూుఎ వర్తిస్తే గరిష్టంగా రూ.2,70,000 వరకు రుణం పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అనేక ఆర్థిక సంస్థలు ఆన్‌లైన్ గోల్డ్ లోన్ కాలిక్యులేటర్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నాయి. భారత పౌరుడై 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండాలి. ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్ వంటి ఖ్‌జ పత్రాలు అవసరం. కొనుగోలు బిల్లు ఉంటే మంచిదే కానీ తప్పనిసరి కాదు. బంగారం తనదేనని స్వీయ ప్రకటన ఇవ్వడం ద్వారా కూడా చాలా సంస్థలు దరఖాస్తును పరిశీలిస్తాయి. సాధారణంగా ఈ రుణాల్లో ఆదాయ ధ్రువీకరణ లేదా అధిక జ×దీ×ూ స్కోర్ ప్రధాన అర్హతగా ఉండదు.

# రాక రాక వచ్చిన ఛాన్స్.. సెంచరీతో ఆన్సర్ చేసిన టీమిండియా అభాగ్యుడు..



రెండో రోజు మొత్తం టీమిండియా బ్యాటింగ్ చేసింది. ఈ క్రమంలో ప్లేయర్లకు బ్యాటింగ్ ప్రాక్టీస్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌ను 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమిండియా ఆరంభించనుంది. ఈ క్రమంలో శ్రీలంక క్రికెట్ ఎలెవెన్‌తో ఆగస్టు 7 నుంచి మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతోంది. తొలి రెండు రోజుల ఆట ముగియగా.. మ్యాచ్ డ్రా దిశగా సాగుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్లకు 363 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం భారత జట్టు రెండో రోజు బ్యాటింగ్‌కు దిగింది. రెండో రోజు మొత్తం టీమిండియా బ్యాటింగ్ చేసింది. ఈ క్రమంలో ప్లేయర్లకు బ్యాటింగ్ ప్రాక్టీస్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌ను 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జైస్వాల్ (0) డకౌట్ అయ్యాడు. అయితే తనకు రాక రాక వచ్చిన అవకాశాన్ని దేవదత్ పడిక్కల్ రెండు చేతులతో ఉపయోగించుకున్నాడు. భారీ శతకం (164 బంతుల్లో 142 నాటౌట్; 18 ఫోర్లు)తో చెలరేగిపోయాడు. నంబర్ 3లో బ్యాటింగ్‌కు వచ్చిన పడిక్కల్ అదరగొట్టాడు. ఈ ఏడాది పడిక్కల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్‌లో కూడా రాణించాడు. అయితే టెస్టు ఫార్మాట్‌లో పడిక్కల్ గత రెండేళ్ల నుంచి భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. అయితే అతడికి మాత్రం టెస్టుల్లో అవకాశాలు రావడం లేదు. టెస్టు జట్టుకు ఎంపిక చేసినప్పటికీ తుది జట్టులో మాత్రం ఛాన్స్ ఇవ్వడం లేదు. సాయి సుదర్శన్, జైస్వాల్ కంటే పడిక్కల్ ఎన్నో రెట్లు బెటర్. ఏ స్థానంలో అయినా బ్యాటింగ్ చేయగలడు. సూపర్ ఫామ్‌లో ఉన్న పడిక్కల్‌ను శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌లో తప్పక ఆడించాలి. లేదంటే అది టీమిండియాకే నష్టం అవుతుంది. ఫామ్‌లో ఉన్న ప్లేయర్‌ను.. పరుగుల వరద పారిస్తున్న ప్లేయర్‌ను ఎన్ని రోజులు అని పక్కన పెడతారు. ఇప్పటికైనా టీమిండియా మేనేజ్‌మెంట్ కళ్లు తెరిచి పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి. అవసరం అయితే జైస్వాల్‌ను పక్కన పెట్టాలి. జైస్వాల్ ఈ మధ్య కాలంలో పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. అఫ్గానిస్తాన్‌పై సెంచరీ బాదినా.. బలహీనమైన జట్టుపై ఇండియాలో చేశాడు. కానీ, బలమైన జట్టుపై అతడు ఈ మధ్య కాలంలో ఆడింది లేదు. ఈ క్రమంలో కఠిన నిర్ణయం అయినా జైస్వాల్‌ను పక్కన పెట్టి పడిక్కల్‌కు ఛాన్స్ ఇవ్వాలి. అవసరం అయితే జైస్వాల్‌ను పక్కన పెట్టాలి. జైస్వాల్ ఈ మధ్య కాలంలో పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. అఫ్గానిస్తాన్‌పై సెంచరీ బాదినా.. బలహీనమైన జట్టుపై ఇండియాలో చేశాడు. కానీ, బలమైన జట్టుపై అతడు ఈ మధ్య కాలంలో ఆడింది లేదు.ఒకవేళ పడిక్కల్‌ను పక్కన పెడితే మాత్రం అది అన్యాయమే అవుతుంది. 2025--26 రంజీ ట్రోఫీలో పడిక్కల్ 6 మ్యాచ్‌ల్లో 543 పరుగులు చేశాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. అనంతరం అతడిని టీమిండియా టెస్టు జట్టుకు ఎంపిక చేసినా.. పక్కన పెడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌లో అయినా అతడికి తుది జట్టులో అవకాశం దొరుకుతుందో లేదో చూడాలి.

# ధోనీ పెట్టిన ఆ ఒక్క రూల్‌ను ఎవరూ బ్రేక్ చేయలేదు.. రహానే బయటపెట్టిన సీక్రెట్

ధోనీ డ్రెస్సింగ్ రూమ్‌లో అమలు చేసిన ప్రత్యేక రూల్ ఏంటి? రిటైర్మెంట్ తర్వాత చెప్పిన ఆసక్తికర విషయాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్య రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల వీడ్కోలు పలికిన తర్వాత, తన కెరీర్‌లో ఎదురైన అనుభవాలను అభిమానులతో పంచుకుంటున్నారు. ముఖ్యంగా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వ శైలి, డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం, అలాగే తాను సోషల్ మీడియాకు ఎలా దూరంగా ఉండేవాడో వెల్లడిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిర్వహించిన ఓ క్రికెట్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడిన రహానే, ధోనీ వ్యక్తిత్వం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ధోనీ చాలా ప్రశాంతంగా, సాధారణ వ్యక్తిలా వ్యవహరించేవారని చెప్పారు. టీమ్ సభ్యులందరికీ ఆయన ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని, ఎక్కువ సమయం ఆయన గది తలుపు తెరిచే ఉండేదని వివరించారు. ఒకేసారి 10 నుంచి 15 మంది ఆటగాళ్లు లేదా కొన్ని సందర్భాల్లో మొత్తం జట్టే ధోనీ గదిలో కూర్చొని చర్చలు, సరదా సంభాషణలు చేసేవారని గుర్తుచేశారు. అయితే ధోనీ వ్యక్తిగత సమయానికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని రహానే తెలిపారు. గది తలుపు మూసి ఉంటే ఎవరూ లోపలికి వెళ్లరాదనే స్పష్టమైన నియమం ఉండేదని చెప్పారు. అందరూ ఆ విషయాన్ని గౌరవించేవారని, వ్యక్తిగత గోప్యతతో పాటు జట్టుతో సాన్నిహిత్యం ఎలా కొనసాగించాలో ధోనీ ప్రవర్తనే మంచి ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. రహానే తన అంతర్జాతీయ కెరీర్‌ను టీ20, వన్డే, టెస్టు మూడు ఫార్మాట్లలోనూ ధోనీ కెప్టెన్సీలోనే ప్రారంభించారు. అనంతరం 2023, 2024 ఐపీఎల్ సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున కూడా ధోనీతో కలిసి ఆడే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ఆ సమయంలో ధోనీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని వెల్లడించారు. సోషల్ మీడియా వినియోగంపై కూడా రహానే ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఏదైనా అంతర్జాతీయ సిరీస్ జరుగుతున్న సమయంలో తాను ఫోన్‌లోని అన్ని సోషల్ మీడియా యాప్‌లను పూర్తిగా తొలగించేస్తానని చెప్పారు. ఇది ఎవరైనా చెప్పిన సలహా కాదని, తన ఏకాగ్రతను కాపాడుకోవడానికి తానే అలవాటు చేసుకున్న విధానమని వివరించారు. అయితే ఈ ఆలోచనకు మూలం 2017 ఐపీఎల్ సీజన్‌లో తనతో కలిసి ఆడిన ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ బెన్ స్టోక్స్ ఇచ్చిన సూచనేనని రహానే గుర్తు చేశారు.



# రోజూ పరగడుపున పసుపు నీళ్లు తాగుతున్నారా? ఇలా చేస్తే ఏం జరుగుతుందో తెలుసా?



రోజూ పరగడుపున పసుపు నీళ్లు తాగుతున్నారా? ఆరోగ్యానికి మంచిదని భావించే ఈ అలవాటు కొందరిలో కిడ్నీ స్టోన్స్, అసిడిటీ, రక్తస్రావం వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంది.. పూర్తి వివరాలు తెలుసుకోండి. పసుపు మన భారతీయ వంటకాల్లోనే కాకుండా ఆయుర్వేదంలోనూ ఎంతో ప్రాధాన్యత కలిగిన పదార్థం. ఇందులో ఉండే 'కర్క్యుమిన్' అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల ఉదయాన్నే గోరువెచ్చని పసుపు నీళ్లు తాగడం చాలామంది రోజువారీ అలవాటుగా మార్చుకున్నారు. రోగనిరోధక శక్తి పెంచడానికి, చర్మ కాంతికి, జీర్ణక్రియ మెరుగుపడటానికి ఇది సహాయపడుతుందని నమ్ముతారు. అయితే, ఏదైనా పరిమితికి మించి తీసుకుంటే ప్రమాదకరంగా మారుతుంది. పసుపును ప్రతిరోజూ అధిక మోతాదులో ద్రవరూపంలో తీసుకోవడం వల్ల శరీరంపై కొన్ని తీవ్రమైన దుష్ప్రభావాలు పడే అవకాశం ఉంది. రోజూ పసుపు నీళ్లు తాగడం వల్ల వచ్చే ఆ దాగి ఉన్న ఆరోగ్య సమస్యల పూర్తి వివరాలు ఇప్పుడు క్లియర్ గా తెలుసుకుందాం. పసుపులో 'ఆక్సలేట్లు' పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతిరోజూ పసుపు నీళ్లను అధికంగా తీసుకోవడం వల్ల ఈ ఆక్సలేట్లు మూత్రంలోని క్యాల్షియంతో కలిసి 'క్యాల్షియం ఆక్సలేట్ కిడ్నీ స్టోన్స్' గా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిది. వంటకాల్లో వాడే కొద్దిపాటి పసుపు జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ.. రోజూ ఉదయాన్నే నీళ్లలో ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల కడుపులోని ఆమ్లాలు విపరీతంగా పెరుగుతాయి. ఫలితంగా గుండెల్లో మంట, అసిడిటీ, కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. పసుపులో రక్తాన్ని పలచబరిచే లక్షణాలు సహజంగానే ఉంటాయి. ఇప్పటికే బ్లడ్ థిన్నర్ మందులు (అస్ప్రిన్, వార్ఫరిన్ వంటివి) వాడేవారు రోజూ పసుపు నీళ్లు తాగితే శరీరంలో చిన్న దెబ్బ తగిలినా లేదా ముక్కు నుండి అకస్మాత్తుగా రక్తం కారే ప్రమాదం ఉంది. ఏదైనా సర్జరీ ఉన్నవారు కనీసం రెండు వారాల ముందే పసుపు నీళ్లను నిలిపివేయాలి. అధిక మోతాదులో కర్క్యుమిన్ తీసుకోవడం వల్ల మనం తినే ఆహారం నుండి శరీరం ఐరన్ (ఇనుము) ను గ్రహించే సామర్థ్యం తగ్గిపోతుంది. రక్తహీనత లేదా ఐరన్ లోపంతో బాధపడేవారు రోజూ పసుపు నీళ్లు తాగితే సమస్య మరింత తీవ్రమవుతుంది. పసుపు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే డయాబెటిస్ మందులు లేదా ఇన్సులిన్ వాడేవారు ఉదయాన్నే పసుపు నీళ్లు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు ఒకేసారి పడిపోయి తలనొప్పి, కళ్లు తిరగడం, స్పృహ తప్పడం వంటి సమస్యలు రావచ్చు. కొందరి శరీర తత్వానికి కర్క్యుమిన్ పడదు. అలాంటి వారు రోజూ పసుపు నీళ్లు తాగినప్పుడు చర్మంపై దద్దుర్లు, దురద లేదా వికారం వంటి అలర్జీ లక్షణాలు కనిపిస్తాయి. పసుపు నీళ్లను సురక్షితంగా ఎలా తీసుకోవాలి? రోజూ తాగాలనుకుంటే గోరువెచ్చని నీళ్లలో అరటిస్పూన్ కంటే తక్కువ పసుపు మాత్రమే వేసుకోవాలి. నెలల తరబడి నిరంతరాయంగా తాగకుండా.. కొన్ని రోజులు తాగిన తర్వాత మధ్యలో విరామం ఇవ్వడం మంచిది. గర్భిణులు, దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు లేదా క్రమం తప్పకుండా మందులు వాడేవారు పసుపు నీళ్లను రోజువారీ డైట్‌లో చేర్చుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# వడ మధ్యలో రంధ్రం ఎందుకు పెడతారు? అందరూ అనుకునేది అబద్ధం.. దాని వెనుక సైన్స్ ఇదే

వడ మధ్యలో ఉండే రంధ్రం కేవలం అందం కోసం కాదు.. సమానంగా వేగి రుచిగా తయారయ్యేలా చేసే వంటశాస్త్ర రహస్యం అందులో దాగి ఉంది. వడ ఆకారం వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ తెలుసుకుంటే ఇకపై ప్రతి వడను కొత్త కోణంలో చూస్తారు. దక్షిణ భారతీయ అల్పాహారాల్లో ఇడ్లీ, దోసె తర్వాత అత్యంత ప్రజాదరణ పొందిన వంటకం మినప వడ. వేడివేడిగా సాంబార్, కొబ్బరి చట్నీతో వడ్డించే వడను చిన్నా, పెద్దా అందరూ ఇష్టంగా తింటారు. అయితే వడను చూసిన ప్రతిసారి చాలామందికి ఒక సందేహం వస్తుంది. మధ్యలో రంధ్రం ఎందుకు పెడతారు? అది కేవలం అందం కోసమా? లేక దాని వెనుక ఏదైనా ప్రత్యేక కారణం ఉందా? వాస్తవానికి ఈ చిన్న రంధ్రం వెనుక ఆసక్తికరమైన వంటశాస్త్రం దాగి ఉందని నిపుణులు వైజాగ్‌లోని ఓ టిఫిన్ హోటల్ యజమాని సూరయ్య చెబుతున్నారు. వడను సాధారణంగా మినపప్పుతో తయారు చేస్తారు. ఈ పిండి చాలా దట్టంగా ఉంటుంది. అలాంటి పిండిని గుండ్రంగా చేసి రంధ్రం లేకుండా నూనెలో వేస్తే బయట భాగం త్వరగా వేగిపోతుంది. కానీ లోపలి భాగం పూర్తిగా ఉడకకపోయే అవకాశం ఉంటుంది. మధ్యలో రంధ్రం ఉండటం వల్ల వేడి నూనె అన్ని వైపులా సమానంగా చేరి వడ లోపల కూడా బాగా ఉడికేలా చేస్తుంది. దీంతో బయట కరకరలాడుతూ, లోపల మెత్తగా ఉండే సరైన టెక్స్చర్ వస్తుంది. అంతేకాదు, మధ్యలో రంధ్రం ఉండటం వల్ల వడ త్వరగా వేగుతుంది. వేగే సమయం తగ్గడంతో అదనపు నూనె పీల్చుకునే అవకాశం కూడా తగ్గుతుంది. ఫలితంగా వడ ఎక్కువగా జిడ్డుగా కాకుండా తేలికగా, రుచిగా ఉంటుంది. అందుకే మంచి హోటళ్లలో తయారయ్యే వడలు బయట క్రిస్పీగా,





లోపల మృదువుగా ఉంటాయి. వంట చేసే వారికి కూడా ఈ రంధ్రం ఎంతో ఉపయోగపడుతుంది. సంప్రదాయంగా చేతిపై పిండిని ఉంచి బొటనవేలితో మధ్యలో రంధ్రం చేసి నూనెలో వేస్తారు. ఇలా చేయడం వల్ల వడ ఆకారం చెడిపోకుండా ఉంటుంది. అలాగే నూనెలో వేస్తున్నప్పుడు, తర్వాత తిప్పేటప్పుడు, బయటకు తీసేటప్పుడు కూడా సులభంగా నిర్వహించవచ్చు. కాలక్రమేణా ఈ ఆకారమే వడకు ప్రత్యేక గుర్తింపుగా మారిపోయింది. రోడ్డు పక్కన టిఫిన్ బండి నుంచి స్టార్ హోటల్ వరకు ఎక్కడ చూసినా మధ్యలో రంధ్రం ఉన్న వడనే అందిస్తారు. ఈ రూపమే వడకు ప్రత్యేక ఐడెంటిటీని తీసుకొచ్చిందని ఆహార నిపుణులు చెబుతున్నారు. అయితే వడ మధ్యలో రంధ్రం పెట్టడం వల్ల ఆరోగ్యపరంగా ప్రత్యేక ప్రయోజనాలు లభిస్తాయని లేదా పోషక విలువలు పెరుగుతాయని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఇది పూర్తిగా వంట సౌలభ్యం, సమానంగా వేగడం, సరైన టెక్స్చర్ రావడం కోసం తరతరాలుగా పాటిస్తున్న పద్ధతి మాత్రమే అని నిపుణులు వివరిస్తున్నారు. అంటే మనం ప్రతిరోజూ తినే సాధారణ మినప వడ వెనుక కూడా వంట అనుభవం, శాస్త్రీయ ఆలోచన, సంప్రదాయం కలిసి ఉన్నాయని చెప్పవచ్చు. ఇకపై వడ తింటున్నప్పుడు దాని మధ్యలో ఉన్న చిన్న రంధ్రం కేవలం ఆకారం కోసం కాదని, అది రుచికి, నాణ్యతకు కీలకమైన రహస్యమని గుర్తుంచుకోండి. అంటే మనం ప్రతిరోజూ తినే సాధారణ మినప వడ వెనుక కూడా వంట అనుభవం, శాస్త్రీయ ఆలోచన, సంప్రదాయం కలిసి ఉన్నాయని చెప్పవచ్చు. ఇకపై వడ తింటున్నప్పుడు దాని మధ్యలో ఉన్న చిన్న రంధ్రం కేవలం ఆకారం కోసం కాదని, అది రుచికి, నాణ్యతకు కీలకమైన రహస్యమని గుర్తుంచుకోండి.

# మతిమరుపు ఎక్కువైందా? రోజుకు 20 నిమిషాలు ఇలా చేస్తే చాలు.. మీ బ్రెయిన్ సూపర్‌ఫాస్ట్ అయిపోతుంది..



ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు మెదడు పనితీరును మెరుగుపరచి జ్ఞాపకశక్తిని పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. తగినంత నీరు, నిద్ర, వ్యాయామం, సూర్యరశ్మి, ప్రశాంత సమయం వంటి అలవాట్లు మెదడు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. మన రోజువారీ జీవితంలో పాటించే కొన్ని సాధారణ అలవాట్లు మెదడు పనితీరును మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో, మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెదడును ఆరోగ్యంగా, చురుకుగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన ఐదు ముఖ్యమైన అలవాట్లు ఇవే. మన రోజువారీ జీవితంలో పాటించే కొన్ని సాధారణ అలవాట్లు మెదడు పనితీరును మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో, మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెదడును ఆరోగ్యంగా, చురుకుగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన ఐదు ముఖ్యమైన అలవాట్లు ఇవే. తగినంత నీరు తాగండి: వైద్య నిపుణుల ప్రకారం మన మెదడులో దాదాపు 75 శాతం నీరే ఉంటుంది. అందువల్ల శరీరంలో స్వల్పంగా నీటి కొరత ఏర్పడినా కొద్ది గంటల్లోనే మెదడు పనితీరుపై ప్రభావం పడుతుంది. ఏకాగ్రత తగ్గడం, అలసట, తలనొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ అవసరమైనంత నీరు తాగడం మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. రోజుకు 7––8 గంటలు నిద్ర తప్పనిసరి: మనం నిద్రిస్తున్న సమయంలో మెదడు తనను తాను శుభ్రం చేసుకుంటుంది. ముఖ్యంగా అల్జీమర్స్ వంటి వ్యాధులతో సంబంధం ఉన్న హానికర వ్యర్థాలను తొలగించడంలో నిద్ర కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచే నాడీ సంబంధాలను బలపరుస్తుంది. అందుకే రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి: రోజువారీ వ్యాయామం లేదా శారీరక శ్రమ వల్ల మెదడుకు అవసరమైన ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. అలాగే బ్రెయిన్ డెరైవ్డ్ న్యూరోట్రోఫిక్ ఫ్యాక్టర్ (దీణచీఖీ) అనే ప్రోటీన్ ఉత్పత్తి పెరిగి మెదడులోని నాడీ కణాల మధ్య సంబంధాలు బలపడతాయి. దీని వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక స్థితి మెరుగుపడతాయి. ఉదయం కొంతసేపు సూర్యరశ్మిలో ఉండండి: ఉదయం సూర్యరశ్మి శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది మనసును ఉల్లాసంగా ఉంచడమే కాకుండా ఒత్తిడి, నిరాశ, ఆందోళన వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు సూర్యరశ్మిలో ఉండడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు 20 నిమిషాలు ప్రశాంతంగా గడపండి: ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు ప్రశాంతంగా ధ్యానం చేయడం లేదా నిశ్శబ్దంగా కూర్చోవడం వల్ల శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసోల్ హార్మోన్ స్థాయి తగ్గుతుంది. దీంతో మెదడు విశ్రాంతి పొందడంతో పాటు కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, స్వీయ అవగాహన పెరుగుతాయి. ఈ చిన్న అలవాట్లను ప్రతిరోజూ పాటించడం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతతను మెరుగుపరచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు 20 నిమిషాలు ప్రశాంతంగా గడపండి: ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు ప్రశాంతంగా ధ్యానం చేయడం లేదా నిశ్శబ్దంగా కూర్చోవడం వల్ల శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసోల్ హార్మోన్ స్థాయి తగ్గుతుంది. దీంతో మెదడు విశ్రాంతి పొందడంతో పాటు కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, స్వీయ అవగాహన పెరుగుతాయి.



## కారుతున్న ట్యాప్‌ను ప్లంబర్ లేకుండా ఎలా బాగు చేయాలి? స్టెప్-బై-స్టెప్ ప్రాసెస్ మీకోసం!

ఇంట్లో ట్యాప్ నుంచి నీరు చుక్కలుగా కారడం చిన్న సమస్యగా కనిపించినా, రోజూ నీటి వృథాతో పాటు బిల్లు పెరగడానికి కారణమవుతుంది. వాషర్, సీల్ లేదా ట్యాప్‌లోని మలినాల కారణంగా ఏర్పడే లీకేజీని కొన్ని సులభమైన పద్ధతులతో ఇంట్లోనే నియంత్రించుకోవచ్చు. ఇంట్లో ట్యాప్ నుంచి నీరు చుక్కలుగా కారుతుంటే చాలామంది దాన్ని చిన్న సమస్యగా భావించి పట్టించుకోరు. కానీ నిరంతరం నీరు కారడం వల్ల రోజూ అనేక లీటర్ల నీరు వృథా కావడంతో పాటు నీటి బిల్లు పెరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు, చిన్న లీకేజీ క్రమంగా పెద్ద సమస్యగా మారి ట్యాప్‌ను పూర్తిగా మార్చాల్సిన పరిస్థితి రావచ్చు. అయితే కొన్ని సాధారణ లీకేజీలను ఇంట్లోనే సులభంగా పరిష్కరించుకోవచ్చని ప్లంబర్ హనుమంతరావు చెబుతున్నారు. ఎలా చేసుకోవాలి వివరించారు ఎలాగో ఒకసారి తెలుసుకుందాం.. ట్యాప్ నుంచి నీరు కారడానికి ప్రధాన కారణాల్లో రబ్బర్ వాషర్ లేదా సీల్ అరిగిపోవడం ఒకటి. ట్యాప్‌ను ఎక్కువ కాలం ఉపయోగించడం వల్ల ఈ రబ్బర్ వదులుగా లేదా దెబ్బతిన్నదిగా మారుతుంది. దీంతో ట్యాప్‌ను పూర్తిగా మూసివేసినా నీరు చుక్కలుగా కారుతూ ఉంటుంది. కొన్నిసార్లు ట్యాప్‌లో దుమ్ము, మట్టి లేదా చిన్నపాటి మలినాలు చిక్కుకోవడం వల్ల కూడా లీకేజీ ఏర్పడుతుంది. ట్యాప్‌ను సరిచేయాలంటే ముందుగా నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయాలి. ఆ తర్వాత ట్యాప్‌ను జాగ్రత్తగా విప్పి లోపల ఉన్న వాషర్‌ను పరిశీలించాలి. వాషర్ పాడైపోయినట్లు కనిపిస్తే దాన్ని కొత్తదానితో మార్చడం ఉత్తమం. తక్కువ ధరలోనే లభించే కొత్త వాషర్‌తో చాలా సందర్భాల్లో ట్యాప్ లీకేజీ పూర్తిగా ఆగిపోతుంది. దీంతో కొత్త ట్యాప్ కొనాల్సిన అవసరం ఉండదు. వెంటనే కొత్త వాషర్ అందుబాటులో లేకపోతే తాత్కాలికంగా కొన్ని పద్ధతులను ప్రయత్నించవచ్చు. ముందుగా ట్యాప్‌లోని రబ్బర్ భాగాన్ని శుభ్రం చేసి తిరిగి సరిగ్గా అమర్చాలి. రబ్బర్ కొద్దిగా వదులుగా ఉంటే దాని కింద పలుచని రబ్బర్ పొరను అమర్చడం లేదా అవసరమైన చోట టెఫ్లాన్ టేప్ ఉపయోగించడం ద్వారా లీకేజీని కొంతవరకు తగ్గించవచ్చు. అయితే ఇది శాశ్వత పరిష్కారం కాకపోవచ్చు. నీటి సరఫరాను తిరిగి ప్రారంభించిన తర్వాత లీకేజీ కొనసాగుతుందా లేదా తప్పనిసరిగా పరిశీలించాలి. ట్యాప్‌ను సరిగ్గా ఉపయోగించడం కూడా చాలా ముఖ్యం. చాలామంది ట్యాప్‌ను బలంగా బిగించి మూసేస్తుంటారు. ఇలా చేయడం వల్ల లోపల ఉన్న వాషర్ త్వరగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. అలాగే నీటిలో మట్టి, ఇసుక లేదా ఇతర మలినాలు ఎక్కువగా ఉంటే ట్యాప్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. నెలకు ఒకసారి ట్యాప్ నోరు, లోపలి భాగాలను పరిశీలించి శుభ్రం చేయడం వల్ల దాని పనితీరు మెరుగుపడుతుంది. ట్యాప్‌ను సరిగ్గా ఉపయోగించడం కూడా చాలా ముఖ్యం. చాలామంది ట్యాప్‌ను బలంగా బిగించి మూసేస్తుంటారు. ఇలా చేయడం వల్ల లోపల ఉన్న వాషర్ త్వరగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. అలాగే నీటిలో మట్టి, ఇసుక లేదా ఇతర మలినాలు ఎక్కువగా ఉంటే ట్యాప్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

## వర్షంలో తడిసినా చెదిరిపోని మేకప్.. ఐస్ క్యూబ్స్‌తో మేకప్ ఎక్కువసేపు నిలిచేలా ఇలా చేయండి!

వర్షాకాలంలో మేకప్ ఎక్కువసేపు నిలవాలంటే చర్మాన్ని ముందుగా శుభ్రంగా ఉంచి, సరైన ప్రైమర్, తేలికపాటి బేస్ ఉపయోగించడం చాలా ముఖ్యం. మంచి మేకప్ ఎప్పుడూ శుభ్రమైన చర్మంతోనే ప్రారంభమవుతుంది. ముందుగా మైల్డ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. దీనివల్ల దుమ్ము, చెమట, అదనపు నూనె తొలగిపోతాయి. ఆ తర్వాత రోజ్ వాటర్ లేదా కూలింగ్ టోనర్ అప్లై చేస్తే చర్మానికి తాజాదనం వస్తుంది. అనంతరం ఆయిల్ ఫ్రీ మాయిశ్చరైజర్‌తో చర్మాన్ని తేలికగా హైడ్రేట్ చేయాలి. ఇలా స్కిన్ ప్రిపరేషన్ సరిగ్గా చేస్తే మేకప్ ఎక్కువసేపు నిలిచే అవకాశం ఉంటుంది. ముఖం కడిగిన తర్వాత శుభ్రమైన టవల్‌తో మెల్లగా తుడుచుకోవాలి. ఆ తర్వాత మంచు ముక్కలను నేరుగా చర్మంపై పెట్టకూడదు. వాటిని శుభ్రమైన కాటన్ క్లాత్‌లో చుట్టి 3 నుంచి 5 నిమిషాల పాటు ముఖంపై మెల్లగా తిప్పాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి చల్లదనం లభించడంతో పాటు, రంధ్రాలు కొంత బిగుతుగా అనిపిస్తాయి. చెమట కూడా కొంత తగ్గుతుంది. ఆ తర్వాత ప్రైమర్ అప్లై చేయాలి. వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండటంతో మేకప్ త్వరగా జిడ్డుగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ప్రైమర్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి. ముఖ్యంగా నుదురు, ముక్కు, గడ్డం ప్రాంతాల్లో సిలికాన్ బేస్డ్ ప్రైమర్ అప్లై చేస్తే ఫౌండేషన్ చర్మంపై బాగా సెట్ అవుతుంది. వర్షాకాలంలో ముఖానికి మందంగా ఫౌండేషన్ వేసుకోవడం మంచిది కాదు. దానికి బదులుగా దీదీ క్రీమ్, స్కిన్ టింట్ లేదా టింటెడ్ మాయిశ్చరైజర్‌ను ఉపయోగించవచ్చు. వీటిని బ్యూటీ బ్లెండర్‌తో చర్మంపై సమంగా బ్లెండ్ చేసుకోవాలి. కళ్ల కింద లేదా అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే కన్సీలర్ ఉపయోగించి, అనంతరం ట్రాన్స్‌లూసెంట్ పౌడర్‌తో మేకప్‌ను సెట్ చేయాలి. కళ్ల మేకప్ విషయంలో వాటర్‌ప్రూఫ్ కాజల్, మస్కారా, ఐలైనర్ వాడటం మంచిది. వర్షంలో నీటి కారణంగా ఇవి చెదిరిపోయే అవకాశం తక్కువగా ఉంటుంది. పెదాల కోసం ట్రాన్స్‌ఫర్ ప్రూఫ్ లిప్‌స్టిక్ లేదా లిప్ టింట్ ఎంచుకోవచ్చు. చివరగా సెట్టింగ్ స్ప్రేను ఉపయోగిస్తే మేకప్ మరింత సేపు నిలిచేలా సహాయపడుతుంది. బయటకు వెళ్లేటప్పుడు బ్యాగ్‌లో కాంపాక్ట్, బ్లాటింగ్ పేపర్, మినీ సెట్టింగ్ స్ప్రే ఉంచుకోవడం ఉపయోగకరం. మేకప్ ఆర్టిస్ట్ దివిక్ న్యూస్ 18 గుజరాతీకి ఇచ్చిన వివరాల ప్రకారం, వర్షాకాలంలో చాలామంది చేసే ప్రధాన తప్పు అతిగా మేకప్ వేసుకోవడమే. చర్మంపై ప్రొడక్ట్స్‌ను తక్కువ మోతాదులో, తేలికపాటి లేయర్లుగా అప్లై చేయాలి. ప్రతి లేయర్ సెట్ అయిన తర్వాతే తదుపరి ప్రొడక్ట్ ఉపయోగించాలి. ముఖాన్ని పదేపదే చేతులతో తాకకూడదు.



ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక




# సోషల్ మీడియాకు ప్రేమలు బ్యూటీ గుడ్‌బై

'ప్రేమలు' సినిమాతో ఒక్కసారిగా దక్షిణాది ప్రేక్షకులకు చేరువైన మలయాళ నటి మమితా బైజు కీలక నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా ఇచ్చే పబ్లిసిటీ కంటే మానసిక ప్రశాంతతే తనకు ముఖ్యమని, అందుకే ఇకపై వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో సినిమా అప్‌డేట్స్ పంచుకోనని స్పష్టం చేశారు. తన సినిమాలకు సంబంధించిన అన్ని వివరాలు పీఆర్ టీమ్ ద్వారానే వెల్లడవుతాయని తెలిపారు. ఒక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలతో పాటు పలు ఆసక్తికర సంగతులు పంచుకున్నారు. తాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు వీరాభిమానినని, ఆయన సినిమాలను పదిసార్లకు పైగా చూస్తానని చెప్పారు. ముఖ్యంగా 'ఇద్దరమ్మాయిలు' సినిమాలో ఆయన ధరించిన క్యాసియో వాచ్, ఫుల్ స్లీవ్ టీషర్ట్ స్టైల్‌ను తాను కూడా కాపీ కొట్టేదాన్నని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమితా తండ్రి డాక్టర్ కాగా, ఆమె సైకాలజీలో డిగ్రీ పూర్తి చేశారు. తన అన్నయ్య మిథున్ రాష్ట్రస్థాయి క్రికెటర్ అని, తన జీవితంలో అన్ని ముఖ్య నిర్ణయాలు, చివరికి పెళ్లి విషయం కూడా అన్నయ్యే చూసుకుంటాడని తెలిపారు. తనకు వచ్చే లవ్ ప్రపోజల్స్‌ను కూడా అతనే డీల్ చేస్తాడని చెప్పి ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం సూర్య సరసన 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో పాటు మూడు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు మమితా బైజు వివరించారు.



# అంచనాలు పెంచేసిన మకుటం ట్రైలర్

హీరోగా, దర్శకుడిగా విశాల్ చేస్తున్నతొలి చిత్రం 'మకుటం'పై ఏర్పడిన హైప్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మూవీ సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద 99వ స్వర్గీయ ఆర్ బీ చౌదరి నిర్మాణంలో రూపుదిద్దుకుంది. ఈ సినిమాలో అంజలి, దుషార విజయన్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక తాజాగా విడుదల చేసిన ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. ఫుల్ యాక్షన్ మోడ్‌తో ట్రైలర్ ఓపెన్ చేయడం.. ఆ తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌కి షిఫ్ట్ అవ్వడం.. మూడు డిఫరెంట్ గెటప్స్‌లో విశాల్ తన మాడ్యులేషన్‌ను చూపిస్తుండటం ట్రైలర్‌కి హైలెట్‌గా నిలిచింది. మాస్‌కి కావాల్సిన యాక్షన్ సీక్వెన్స్, యూత్‌కి కావాల్సిన లవ్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కావాల్సిన ఎమోషన్స్ అన్నీ కూడా ఈ సినిమాలో ఉన్నాయని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. 'ఆ సరుకుని నేను దించను.. ఇంకెవ్వరినీ దించనివ్వను రా' అనే డైలాగ్‌ను లింగా, కృపాకర్ పాత్రల్లో విశాల్ చెప్పిన తీరు అద్భుతంగా ఉంది. ట్రైలర్‌లో చివరి షాట్ మాత్రం హైలెట్ అయ్యేలా ఉంది.

# సినిమా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది: రాకింగ్ స్టార్ యశ్



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ట్రైలర్ విడుదలైంది. రాకింగ్ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ట్రైలర్.. అధికారం, ప్రేమ, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే ఓ భారీ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని పరిచయం చేసింది. అదిరిపోయే యాక్షన్ సీక్వెన్సులు, అబ్బురపరిచే విజువల్స్, బలమైన క్యారెక్టర్లతో 'టాక్సిక్' ఒక భారీ యాక్షన్ మాగ్నమ్ ఓపస్‌గా కనిపిస్తోంది. ఈ కథలో రాయా, అతని కుమారుడు మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధం ప్రధాన భావోద్వేగంగా కనిపిస్తోంది. తండ్రి, కొడుకుల మధ్యే సంఘర్షణకు దారితీసే పరిస్థితులు ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి పాత్రలు కూడా కథలో కీలకంగా కనిపిస్తున్నాయి. ప్రతి పాత్రకు ప్రత్యేకమైన షేడ్స్ ఉండటంతో ఈ గ్యాంగ్‌స్టర్ ప్రపంచం మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది. అవార్డు విన్నింగ్ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ తనదైన టేకింగ్, విజువల్ స్టైల్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని పూర్తిగా డిఫరెంట్‌గా రూపొందించినట్లు ట్రైలర్ చెబుతోంది. ముఖ్యంగా యశ్ వర్సెస్ యశ్ అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ ట్రైలర్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. రాయా, టికెట్ పాత్రల్లో యశ్ తండ్రి, కొడుకులుగా రెండు విభిన్న షేడ్స్‌లో కనిపిస్తున్నారు. యశ్ యాక్షన్‌లోని ఇంటెన్సిటీ, స్టైల్, వైల్డ్‌నెస్ ప్రతి ఫ్రేమ్‌లోనూ అడ్రినలిన్ రష్ పుట్టించేలా ఉన్నాయి.

# శివ గాడి జిందగీ మూవీ టైటిల్, సాంగ్ లాంచ్!

ఐశ్వర్య సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై సింధుసూర్య నిర్మిస్తున్న నూతన చిత్రం 'శివ గాడి జిందగీ'. సచిన్ రామ్ ప్రతాప్, హాసిని దేవరకొండ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రెడ్డి చందుపట్ల దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను నిర్మాత సురేష్‌బాబు లాంచ్ చేశారు. సాంగ్‌ను అతిథులుగా పాల్గొన్న రీల్‌ఆన్ సీఈఓ దాశరథం బిట్ల, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్ ప్రిన్సిపల్ పూల సందీప్ కుమార్ నాయుడు, ప్రముఖ జర్నలిస్టు శివ మల్లాల విడుదల చేశారు.

**ప్రతి సగటు మనిషి జీవితానికి ప్రతిరూపం!**

కామెడీ, ఎమోషన్, డ్రామా, ఫ్రెండ్‌షిప్, లవ్ వంటి అన్ని రకాల వినోద అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఒక సామాన్య మనిషి తన జీవితంలో ఎదుర్కొన్న రకరకాల పరిస్థితులు, సంఘటనలు, భావోద్వేగాల సమాహారంగా ఈ చిత్రం సాగనుంది. ప్రతీ సన్నివేశానికి ఒక బలమైన కారణం, ప్రతీ పాత్రకు ఒక ప్రాధాన్యత, ప్రతీ ఎమోషన్‌కు ఒక అనుబంధం ఉండేలా దర్శకుడు ఈ కథను మలచడం విశేషం.

లాంచ్ కార్యక్రమంలో దర్శకుడు వినయ్ రెడ్డి చందుపట్ల మాట్లాడుతూ... "'శివ గాడి జిందగీ' అనేది కేవలం ఒక వ్యక్తి కథ మాత్రమే కాదు... ఇది మన సమాజంలోని ప్రతి సగటు మనిషి జీవితానికి ఒక చక్కటి ప్రతిరూపం. జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలు, స్నేహం, ప్రేమ, భావోద్వేగాలను చాలా సహ జంగా చూపే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరినీ ఈ కథ ఆక ట్టుకుంటుంది. అలాగే నేను రాసిన పాటను భావయుక్తంగా పాడిన పావని వాస గారికి, అద్భుతమైన సంగీతాన్ని అందించిన సాయి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

నిర్మాత సింధు సూర్య మాట్లాడుతూ: "ఐశ్వర్య సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. దర్శకుడు వినయ్ రెడ్డి అనుకున్న కథను చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులందరికీ నచ్చేలా రూపొందుతున్న ఈ చిత్రాన్ని త్వరలోనే మీ ముందుకు తీసుకువస్తాం" అని అన్నారు.

ఈ సినిమాలో నటిస్తున్న వివారెడ్డి మాట్లాడుతూ.. ఈ సిని మాకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు. ఎంటర్‌టైన్మెంట్ ఉంటూనే ప్రతి జీవితానికి దగ్గరగా ఉంటుంది. ప్రతి ఒక్కరి గుండెను టచ్ చేస్తుంది. " అని అన్నారు.



"This newspaper is published by JAMMUGANI MOHAN from D.No. 13-19 Selapadu, Guntur, Andhrapradesh - 522213. on behalf of AK PUBLICATIONS, Editor by JAMMUGANI MOHAN and printed by JANAPATI VENKATA RAMESH BABU at D.NO. 5-74A, GANGIREDDY PALEM, BELLAMKONDA, GUNTUR, ANDHRA PRADESH - 522411." PRGI NO: APMUL/26/A3106. Email: epaper.spandanews@gmail.com , Cell: 70934 10700.